జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 220 విశాఖపట్నం | మంగళవారం 26 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00







## ప్రకృతి వ్యవసాయంపై మరింత పరిశోధన జరగాలి: జగన్



అమరావతి: సహజ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సోమవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. "రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వాటిని ఆర్బీకే(రైతు భరోసా కేంద్రం)ల ద్వారా అందిస్తున్నాం. ప్రకృతి వ్యవసాయంపై మరింత పరిశోధన జరగాలి. నేచురల్ వ్యవసాయం కోసం కేంద్రం 90:10 నిష్పత్తిలో నిధులివ్వాలి" అని సూచించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆర్బీకేలపై నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. ఆర్బీకేలు అందిస్తున్న సేవలు నిజయంగా అభినందనీయమని తెలిపారు.

## సీపీఎస్‌పై ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం సమావేశం

అమరావతి: సీపీఎస్ అంశంపై సచివాలయం రెండో బ్లాకులో పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ ఆర్) శశిభూషణ్ కుమార్, కార్యదర్శులు గుల్జార్, హెచ్.అరుణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) పి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల తరపున ఏపీ ఎన్జీవో



అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఏపీ సెక్రటేరియట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ, ఏపీ (పీ ఆర్ టి యు) అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, ఏపీటిఎఫ్ అధ్యక్షులు జి.హృదయ రాజు తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎస్ రద్దుపై ఏపీ ప్రభుత్వం కొత్త కమిటీ**

సీపీఎస్ రద్దుపై ఏపీ ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కొత్త కమిటీ ఏర్పాటు చేసింది. సీఎస్‌తో పాటు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఉద్యోగ సంఘాలతో కొత్త కమిటీ చర్చలు జరపనుంది. చర్చల తర్వాత ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.

## జగన్ ప్రభుత్వం అసమర్థతతో పోలవరాన్ని బలి చేసింది: చంద్రబాబు



అమరావతి: జగన్ ప్రభుత్వం తన అసమర్థతతో పోలవరాన్ని బలి చేసిందని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే మూడేళ్లపాటు ప్రభుత్వం ఎందుకు దాచిందని ప్రశ్నించారు. పోలవరం అథారిటీ, కేంద్ర ప్రభుత్వం తప్పుపట్టినా.. మూర?ంగా ముందుకు వెళ్లి ప్రాజెక్టును నాశనం చేశారని మండిపడ్డారు. డయాఫ్రమ్ వాల్ ఎలా కూలిందో చెప్పకుండా.. మాపై ఆరోపణలు చేయొద్దన్నారు. సీపీఎస్ ఉద్యమంపై ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుంటోందని అన్నారు. హక్కుల కోసం పోరాటలు చేస్తే అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరాన్ని జూన్ 12 నుంచి జులై 8కి మార్చడమేంటి? అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే ఏపీలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయని చంద్రబాబు అన్నారు.

## ఏ చిన్న ప్రాబ్లం వచ్చినా యాక్షన్ ఉంటుంది..

### ఎలక్ట్రిక్ బైక్‌ల ఘటనలపై గడ్కరీ సీరియస్




ఢిల్లీ: దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు మంటలు అంటుకున్న ఘటనలపై కేంద్ర మంత్రి గడ్కరీ సీరియస్ అయ్యారు. ఆయా కంపెనీలు జాగ్రత్త తీసుకోవాలని, లేకుంటే చాలా సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులు సీనియర్ ప్రభుత్వ అధికారులను కలుస్తున్నారు. ఏథర్ ఎనర్జీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తరుణ్ మెహతా ఈరోజు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నేతృత్వంలోని రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. గత వారం జి.ఆర్. ఓలా గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ( అరుణ్ కుమార్ కూడా మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఘోరమైన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు మంటలు చెలరేగడంతో రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తయారీదారులను హెచ్చరించిన తర్వాత ఈ సమావేశాలు జరిగాయి. ట్వీట్ల సెట్‌లో, గడ్కరీ మాట్లాడుతూ గత రెండు నెలల్లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు సంబంధించిన అనేక ప్రమాదాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనల్లో కొందరు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడడం అత్యంత దురదృష్టకరం. ఈ ఘటనలపై విచారణ జరిపి, పరిష్కార చర్యలపై సిఫార్సులు చేసేందుకు మేము నిపుణుల కమిటీని ఏర్పాటు చేశాము.

## పాక్ ఓడలో హెరాయిన్‌ను పట్టుకున్న భారత్ అధికారులు




అహ్మదాబాద్ (గుజరాత్): 280 కోట్ల విలువైన హెరాయిన్‌తో కూడిన పాకిస్థానీ ఓడ 'అల్ హజ్'ను ఇండియన్ కోస్ట్ గార్డ్ పట్టుకుంది. గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)తో సంయుక్త ఆపరేషన్‌లో భారత తీర రక్షక దళం సోమవారం గుజరాత్ రాష్ట్ర తీరానికి సమీపంలోని అరేబియా సముద్రంలో తొమ్మిది మంది సిబ్బందితో కూడిన పాకిస్థాన్ ఓడను పట్టుకుని, అందులో ఉన్న రూ.280 కోట్ల విలువైన హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. పాకిస్థాన్ ఓడ 'అల్ హజ్' భారత జలాల్లోకి ప్రవేశించినప్పుడు భారత తీర రక్షక దళ నౌకలు అడ్డగించి పట్టుకున్నాయని రక్షణశాఖ ప్రతినిధి తెలిపారు. హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని, తదుపరి విచారణ కోసం పడవతో పాటు అందులో ఉన్న పాకిస్థాన్ సిబ్బందిని గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని జాఖౌ నౌకాశ్రయానికి తీసుకువచ్చినట్లు రక్షణ శాఖ ప్రతినిధి చెప్పారు.

## సిబీఎస్ఈకి కొత్త అర్థం చెప్పిన రాహుల్




న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌సీ)కి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొత్త నిర్వచనం ఇచ్చారు. నిజానికి ఇది "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సప్రెసింగ్ ఎడ్యుకేషన్" అంటూ ఓ ట్వీట్‌లో విమర్శించారు. విద్యావిధానం అణచివేతకు గురవుతుందనే అభిప్రాయాన్ని ఆ ట్వీట్‌లో వ్యక్తం చేశారు. 10, 12 తరగతుల సిలబస్‌లో సీబీఎస్‌సీ మార్పులు చేయడంతో రాహుల్ తాజా వ్యాఖ్యలు చేశారు. సిలబస్ మార్పులపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను టార్గెట్ చేసుకుంటూ దీనిని "రాష్ట్రీయ శిక్షా శ్రేడర్"గా అభివర్ణించారు. తన అఫీషియల్ ట్విట్టర్ ఖాతాలో ఆయన ఈ ట్వీట్ చేస్తూ, పలు అంశాలను ముక్కలుగా చేస్తున్నట్టు చూపించే 'షెడ్రింగ్ మిషన్' ఫోటోను జోడించారు. ప్రజాస్వామ్యం, వైవిధ్యం, వ్యవసాయంపై గ్లోబలైజేషన్ ప్రభావం, అలీన విధానం, ది మొఘల్ కోర్ట్, పారిశ్రామిక విప్లవం, ఫయిజ్ పోయిమ్స్, ఎంప్లాయిమెంట్, మతసామరస్యం, వ్యవస్థలు వంటి అంశాలను షెడ్రింగ్ మిషన్ చిన్న చిన్న ముక్కలుగా కట్ చేస్తున్నట్టు ఈ ఇమేజ్ ఉంది.

## నేటి నుంచి నెల్లూరులో ఉపరాష్ట్రపతి పర్యటన



నెల్లూరు: ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నేటి నుంచి నాలుగు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. రేపు వెంకటాచలంకు ఉపరాష్ట్రపతి రానున్నారు. 27న ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌ను జాతీకి అంకితం చేయనున్నారు. ఆపై అల్లూరులో దేవిరెడ్డి శారద స్వచ్ఛంద సేవా సంస్థ ప్రారంభోత్సవంలో వెంకయ్య పాల్గొననున్నారు. 28న స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. 29 ఉదయం ఉపరాష్ట్రతి వెంకయ్యనాయుడు తిరుగుపయనం అవనున్నారు.

## ఢిల్లీలో కుప్పకూలిన భవంతి..




న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరమైన ఢిల్లీలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. సత్యనికేతన్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ భవంతి సోమవారంనాడు కుప్పకూలింది. శిథిలాల క్రింద ఐదుగురు కార్మికులు చిక్కుకుపోయినట్టు చెబుతున్నారు. ఆరు అగ్నిమాపక శకటాలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నాయి. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. ప్రమాదానికి కారణాలు వెంటనే తెలియలేదు.

## రామతీర్థంలో సీతారాముల విగ్రహాలు పున:ప్రతిష్ట



విజయనగరం: రామతీర్థంలో సీతారాముల విగ్రహాలు పున:ప్రతిష్టించారు. రుత్వికులు శాస్త్రోక్తంగా స్వామివారి విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. 4 నెలల్లో ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేశామని తెలిపారు. దేవుడి పేరుతో ప్రతిపక్షాలు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. రాముని విగ్రహం ధ్వంసం చేసిన వారికి తప్పకుండ శిక్ష పడుతుందని తెలిపారు. నెలల్లోనే ఆలయం నిర్మించి విగ్రహాలను ప్రతిష్ట చేశామని తెలిపారు. దేవునితో రాజకీయాలు చేయడం మానుకోవాలని, దుశ్చర్యలకు పాల్పడ్డ వారిని ఆధారాలతో నిరూపించడానికి విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆగమ పండితులు నిర్ణయించిన ముహూర్తానికి ఆలయ ప్రతిష్ట జరిగిందని తెలిపారు. సంప్రదాయం ప్రకారం కార్యక్రమం జరిగిందని చెప్పారు. దీంట్లో రాజకీయ కోణం చూడకూడదని అన్నారు. భద్రాచలం సంప్రదాయాలతోనే రామతీర్థ ఆలయంలో పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే శ్రీ రామనవమి రామతీర్థంలో రాష్ట్ర అధికారిక నవమి ఉత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కోరుతున్నామని చెప్పారు.

# గృహనిర్మాణ లబ్దిదారుల ఆధార్ డేటా తప్పులు సరిచేసేందుకు ఈ నెల 30వ తేదీ ప్రత్యేక డ్రైవ్



మచిలీపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన : జిల్లాలో జగనన్న గృహనిర్మాణ లబ్దిదారుల ఆధార్ / డేటా తప్పులు సరిచేసేందుకు ఈ నెల 30వ తేదీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలను అప్పటికప్పుడుమండలాలలో ఉన్న తహసీల్దార్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ఆదేశించగా, అర్జీదారులు సంతోషంగా తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణానికి లబ్దిదారుల నుంచి ఆధార్ తదితర వివరాల సేకరణలో, వాటిని కంప్యూటరీకరణ చేయడంలో కొన్ని తప్పులు దొర్లాయని కలెక్టర్ చెప్పారు. తద్వారా ఆ లబ్దిదారులు గృహ నిర్మాణాలు ప్రారంభించినప్పటికీ బిల్లులు అందక జిల్లా కేంద్రానికి వస్తున్నారని కలెక్టర్ విచారం వ్యక్తం చేశారు. ఆధార్ నెంబరు తదితర వివరాలు కంప్యూటర్లలలో పొందుపరచడంలో ఎలాంటి తప్పులు జరిగినా అన్నింటిని పరిష్కరించమని కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ నెల 30వ తేదీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అన్ని సచివాలయాల్లో తప్పులు సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్దిదారుల ఆధార్/ డేటా తప్పుగా నమోదు చేసిన సిబ్బందిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాపరిషత్ సిఇఓ, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, ఉయ్యూరు, గుడివాడ, పెడన మున్సిపల్ కమీషనర్లు, మచిలీపట్నం ఆర్డీఓలు 30వ తేదీన వారి పరిధిలో గ్రామాల్లో పర్యటిస్తూ సమీక్షించాలని కోరారు. గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం లక్షా 80 వేల రూపాయలు ఇస్తుందని, అలాగే బ్యాంకులకు అనుసంధానమై మరో లక్ష రూపాయల వరకు రుణం కూడా తీసుకుంటున్నారన్నారు. అయితే కొద్ది మంది లబ్ధిదారులు కట్టిన ఇంటికి అధికారుల తప్పులు, పొరపాట్ల వలన డబ్బు సరైన సమయానికి అందడం లేదని కలెక్టర్ వాపోయారు. ఈ తప్పులన్నింటిని హౌసింగ్ ఏఇ కంప్యూటర్లలో సరి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్పందన, గ్రామ సచివాలయాల సేవలపై ప్రతి వారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివారం నుండి శనివారం వరకు రిపోర్ట్ తీసుకొని జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తున్నారని, కావున శనివారం నాటికి అన్ని పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. స్పందన అర్జీలు పరిష్కారానికి సంబంధించి 48 గంటల వ్యవధిలోకి రాకముందే ప్రతి వారం బుధవారం నాటికి అన్ని పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి, పోలీస్ అధికారుల ఫిర్యాదులే 48 గంటలు దాటి కంప్యూటర్లలో చూపిస్తున్నాయని వాటిని వెంటనే పరిష్కరించమని కలెక్టర్ కోరారు. తాడిగడప, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పెడన మున్సిపల్ కమీషనర్లు ఆస్థి పన్ను, వ్యాపార లైసెన్స్ ల్లు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని కోరారు. జిల్లాలో సచివాలయాల ద్వారా వచ్చిన అర్జీలు 600 ఉన్నాయని వాటిలో సుమారు 400 దాకా పరిష్కరించారన్నారు. మండలం అభివృద్ధి అధికారి ఆయా పెండింగ్ వివరాలను చూసుకొని వెంటనే సంబంధిత సచివాలయం ద్వారా క్లోజ్ చేయించాలని కలెక్టర్ చెప్పారు. అంగవైకల్యం ఉన్న వారికి సదరం క్యాంపుల ద్వారా సర్టిఫికెట్లు జారీచేసే ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. సర్టిఫికెట్ కావలసిన వారు సదరం క్యాంపులకు హాజరు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి దాకా వారానికి రెండుసార్లు జిల్లా ఆసుపత్రుల్లో నిర్వహించే సదరం క్యాంపులు వచ్చే రెండు మాసాల్లో మండల స్థాయిలో కూడా నిర్వహించుటకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని మలేరియా వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించుటకు ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. జిల్లా దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విజయవాడకు చెందిన దివ్యాంగుడు సింగశెట్టిబ్రహ్మయ్య అనే వృద్ధునికి ట్రై సైకిల్ కలెక్టర్ అందజేసి, లైట్రై సైకిల్ నడపడం తెలుసా అని లబ్ధిదారుని ప్రశ్నించగా నడపడం రాదని సమాధానమిచ్చారు. ఇతనికి ట్రై సైకిల్ నడుపుట నేర్పించమని అధికారులకు సూచించారు. గుడివాడకు చెందిన మరో దివ్యాంగుడు ఎం.రామస్వామికి వినికిడి పరికరాన్ని కలెక్టర్ అందజేశారు.

**స్పందన అర్జీలు:**


కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామానికి చెందిన నలకుర్తి సత్యనారాయణ తన ఇంటి స్థలం సర్వే చేయించి హద్దులు చూపాల్సిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. పమిడిముక్కల మండలు గురజాడ గ్రామంలో గ్రామానికి చెందిన పోలాని శివరామకృష్ణ తన తాతల నాటి ఆస్థిపంపకాలలో కుటుంబంలో పెద్ద అయిన తనకు అన్యాయం జరిగిందని అధికారులు కలుగజేసుకొని న్యాయం చేయాలనికోరుతూ అర్జీ సమర్పించారు. బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామానికి చెందిన అర్జీదారు ఉప్పలపు మునేశ్వరరావు తనకు గల ఎకరం 46సెంట్ల భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఐ.కిషోర్, డ్వామా వీడి జివి.సూర్యనారాయణ, డిఇఓ తహేరా సుల్తానా, ముడా వీసీ నారాయణ రెడ్డి, కార్పొరేషన్ కమీషనర్ చంద్రయ్య, డిఎట్ పార్వతి, హౌసింగ్ వీడీ కె.రామచంద్రన్, డిఎంఅండ్ హెచ్ఓ డా.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## మే నెల 6వ తేదీ నుంచి మే 24వ తేదీ వరకు ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు



మచిలీపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన :జిల్లాలో మే నెల 6వ తేదీ నుంచి మే 24వ తేదీ వరకు జరగబోయే ఇంటర్మీడియేట్ పబ్లిక్‌పరీక్షలు విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో పబ్లిక్ పరీక్షలు వ్రాసే విధంగా వివిధశాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషాఅధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్ లో ఇంటర్మీడియేట్ పబ్లిక్‌పరీక్షల నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ,పోలీస్, ఏపీఎస్ ఆర్టీసీ, వైద్య ఆరోగ్య,మచిలీపట్నం నగరపాలక సంస్థ, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే నెల 6వ తేదీ నుంచి మే 24 వ తేదీ వరకుజరగనున్న ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు ఆయా శాఖలు సమన్వయం చేసుకుంటూ పరీక్షలనిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కృష్ణాజిల్లాలోఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం 24,733 మంది, రెండవ సంవత్సరం 21,964 మంది విద్యార్థులుమొత్తంగా 46,697 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి, రెండవసంవత్సరం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఉ.9 గం.ల నుంచి మ.12 గం.ల వరకు పరీక్షలుజరుగుతాయని, ఇందుకు 62 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,శానిటేషన్ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను, ఓఆర్ఎస్, ప్రథమచికిత్సా కిట్ లను ఏర్పాటు చేసి కోవిడ్ నిబంధనలు పాటించేలా పరీక్షలను నిర్వహించాలని వైద్యఆరోగ్య శాఖను ఆదేశించడంతో పాటు పరీక్షలు జరిగే సమయాలలో విద్యుత్ అంతరాయం లేకుండాచర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకువిద్యార్థులు సమయానికి చేరుకునే విధంగా ఆయా కేంద్రాల రూట్లలో బస్సులను సమయానికి నడిపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి జిరాక్స్ సెంటర్లు తెరచి ఉంచకుండా, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలును పర్యవేక్షించేవిధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, రీజినల్ ఇన్ స్పెక్షన్ ఆఫీసర్ పి.రవికుమార్ పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల సున్నా వడ్డీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు




గోకవరం ప్రజాపాలన విలేఖరి ఏప్రియల్ 25 :సున్నా వడ్డీ వినియోగించుకొని మహిళలందరూ సత్ఫలితాలు పొందాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు అన్నారు. సున్నా వడ్డీ వినియోగం పై సోమవారం గోకవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో డ్వాక్రా మహిళకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జ్యోతుల చంటి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కొరకు పలు పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. అందులో భాగంగా డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ అమలు చేయడం వల్ల మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం అమలు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు వ్యయం చేస్తుందన్నారు. కావున మహిళలందరూ సున్నా వడ్డీ పథకాన్ని వినియోగించుకొని, భారీ స్థాయిలో లబ్దిపొందాలని ఎమ్మెల్యే చంటి బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే కిషోర్ కుమార్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పిటిసి దాసరి శ్రీరంగం రమేష్, ఎక్స్ ఎం పి పి జనపరెడ్డి బాబు, గోకవరం మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ పాటి రాంబాబు, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పార్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎన్జీవో ప్రెసిడెంట్ గా కె.ఇందిర నియామకం



విశాఖపట్నం, ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ NGO ప్రెసిడెంట్ గా కె.ఇందిర నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్టేట్ NGO ప్రెసిడెంట్ అధ్యక్షులు డా .కె .శివ భాగ్యరావు, కె.ఇందిర నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు కె.ఇందిర నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ విశాఖ పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా కె.కార్తీక్ నియామకం



విశాఖపట్నం,ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) కె.కార్తీక్ విశాఖ పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గా నియమితులయ్యారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మీ, కె.కార్తీక్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు కె .కార్తీక్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ ర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ విశాఖపట్నం పశ్చిమ నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షులుగా పుట్టా మణికంఠ నియామకం



విశాఖపట్నం,ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విశాఖ పశ్చమ నియోజక వర్గం యువజన విభాగఅధ్యక్షులునియమితులయ్యారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులుగా గూడూరు సీతామహాలక్ష్మీ, పుట్టా మణికంఠ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు పుట్టా మణికంఠ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ ర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం ఎన్జీవో విభాగం అధ్యక్షులుగా శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియామకం



విశాఖపట్నం,ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం NGO విభాగం శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం NGOవిభాగం అధ్యక్షులుగా డా .కె .శివ భాగ్యరావు, శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ అనకాపల్లి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ గా ప్రముఖ సంఘ సేవకుడు నమ్మి అప్పల రాజు యాదవ్ నియామకం



విశాఖపట్నం ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) అనకాపల్లి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ గా నమ్మి అప్పల రాజు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్,నమ్మి అప్పల రాజు యాదవ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు నమ్మి అప్పల రాజు యాదవ్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పారిశుధ్య నిర్వహణ మరియు స్థానిక సమస్యలపై కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐ.ఏ.ఎస్ క్షేత్ర స్థాయి పర్యటన



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :సోమవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐ.ఏ.ఎస్ అధికారులతో కలసి మహాత్మాగాంధీ రోడ్, పిట్టింగుల పేట, బెంజి సర్కిల్, జాతీయ రహదారి మరియు లయోలా కాలేజీ రోడ్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ విధానము మరియు స్థానికంగా ఉన్న సమస్యలను పర్యవేక్షంచి అధికారులు పలు సూచనలు చేసారు. ముందుగా యం.జీ రోడ్ గేటువే ఎదురు రోడ్ నందు ప్యాచ్ వర్క్ పనులు నిర్వహించాలని సూచిస్తూ, సెంట్రల్ డివైడర్ నందలి గ్రీనరిని పరిశీలించగా ఇంపుగా పెరిగిన మొక్కలకు ట్రిమ్మింగ్ సక్రమముగా లేకపోవుట గమనించి, మొక్కలను ఆకర్షనీయంగా ట్రిమ్మింగ్ చేయాలని ఉద్యాన వనశాఖాదికరులను ఆదేశించారు. ట్రెండ్ సెట్ మాల్ సర్వీస్ రోడ్ నందలి డ్రెయిన్ నందు డి సిల్టింగ్ పనులు నిర్వహించాలని అన్నారు. అదే విధంగా పిట్టింగ్ పేట నందలి సర్వీస్ నివాసాల వారికీ మరియు స్క్రాప్ వ్యాపారుల వారు ఇష్టానుసారం రోడ్ల ఉండుట గమనించి సదరు రోడ్ నందు మార్జిన్ ఏర్పాటు చేయుటతో పాటుగా వ్యాపారులకు నోటీసు ఇచ్చి మార్జిన్ ప్రకారం వ్యాపారాలు సాగించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిసిలిస్తూ, లయోలా కాలేజీ రోడ్ హనుమాన్ ట్రావెల్స్ జంక్షన్ వద్ద డ్రెయిన్ నందలి మురుగునీటి పారుదల సక్రమముగా జరిగేలా చూడాలని మరియు డ్రెయిన్ నందు వ్యర్థములు ఎగువకు వెళ్ళకుండా గ్రిల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యటనలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.జి.గీతాభాయి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్ర శేఖర్, హెల్త్ ఆఫీసర్ డా.శ్రీదేవి, జోనల్ కమీషనర్ పార్థసారధి మరియు ఇతర అధికారులు శానిటరీ సెక్రటరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోట సత్తెమ్మ తల్లి ఆలయంలో కోట సత్తెమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత



తూర్పుగోదావరి జిల్లా (నిడదవోలు) ప్రజాపాలన ప్రతినిధి:సోమవారం నిడదవోలు నియోజవర్గం పరిధిలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో పాల్గొనడానికి నిడదవోలు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కి స్థానిక శాసన సభ్యులు జీ. శ్రీనివాస నాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా తదుపరి శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారి కలెక్టర్ డా. కె.మాధవిలత దర్శనం చేసుకున్నారు. ఆలయ ఈవో. బల్లా నీలకంఠం స్వాగతం పలుకగా , ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసారు. అమ్మవారిని దర్శించుకున్న కలెక్టరు జిల్లాప్రజలు తరపున అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ వెంట స్థానిక శాసన సభ్యులు జి.శ్రీనివాసనాయుడు,జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, ఆలయ చైర్మన్ దేవులపల్లి రామసుబ్బరాయశాస్త్రి, ఎఎంసి చైర్మన్ పొలయ్య, మున్సిపల్ కమిషనర్ పద్మావతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితులున్నారు.

## డిప్యూటీ సీఎం,మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అంజత్ బాషా ని మర్యాద పూర్వకంగా కలిసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరనరావుపేట. ఏప్రిల్ 25.(ప్రజాపాలన ప్రతినిధి): డిప్యూటీ సీఎం, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అంజత్ బాషా ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెలగపూడి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ని శాలువా కప్పి సన్మానించారు. నరసరావుపేటలో నిర్మితమవుతున్న జామియా మసీదుతో పాటు.. త్వరలోనే ప్రారంభించనున్న అంజుమన్ కాంప్లెక్స్ గురించి శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . మంత్రి కి వివరించారు. 144 షాప్స్ నిర్మాణానికి సహకారం అందించాలి అని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేయగా మంత్రి శ్రీ అంజత్ బాషా సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే వెంట షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఖాజా వలి మాస్టర్ , 34వ వార్డ్ ఇంఛార్జి ఆదాం , షాప్స్ యజమానుల సంఘం అధ్యక్షులు సుభాని , హాలీవుడ్ రఘురామి రెడ్డి అన్నారు.

## స్పందనలో 131 ఫిర్యాదుల స్వీకరణ



భీమవరం, ఏప్రిల్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :స్పందనలో ప్రజల నుంచి అందే అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలని పరిష్కారం పూర్తి నాణ్యతతో వుండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు అందించిన 131 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో అందే వినతులకు సత్వరం పరిష్కారం చేయాలని సూచించారు. ప్రతి అర్జిదారుడు సంతృప్తి చెందేలా వుండాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్నిశాఖల అధికారులను ఆమె ఆదేశించారు. అర్జీదారుల వినతులను నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీలను అర్థవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె వి మురళి, జిల్లా రెవెన్యూ అధికారి కె .క్రిష్ణవేణి వివిదశాఖల అధికారులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకునే అరాధ్యుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: ఊపిరి తిత్తుల సమస్యతో బాధపడుతున్నారు రెండు నెలల చిన్నారి ని పెద్ద మనసుతో ఆదుకున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను వివరాల్లోకి వెళితేషేర్ మహ్మ ద్ పేట గ్రామానికి చెందిన గొడితాల సునీత రెండు నె లల బాబు ఊపిరితిత్తుల సమస్య తో భాదపడుతూ విజయవాడలో ని అంకుర హస్పటల్ లో చికిత్స పొం దుతున్నారు హస్పటల్ లో వైద్య ఖర్చులకు తమ ఆ ర్థిక స్థోమత సరిపోవడం లేదని తమకు ఏదో విధంగా సహాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి తెలియ చేయగానే ఆయన వెనువెంటనే సహృదయంతో స్పం దించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అతి తక్కువ సమయంలో నే రెండు లక్షల రూపాయ ల ఆ ర్థిక సహకారం అందించేశారు.

## సత్తెనపల్లి తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఈ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ సభ్యత్వం నమోదు వలన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎటువంటి సహాయం కావాలన్నా పార్టీ అండగా నిలుస్తుందని అలాగే ఆకస్మిక ప్రమాదాలు జరిగిన ఈ సభ్యత్వం పొందిన వారికి రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు భీమా అందుతుందని కార్యకర్తలకు అవగాహన తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వం తీసుకోవాలని మీకు అందుబాటులో ఉన్న తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా మరియు %ఐఉజూ% కోఆర్డినేటర్లు సంప్రదించి ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని సూచించారు.దీనికి సంబంధించిన సభ్యత్వ నమోదు వెబ్సైట్ లింకులను వాట్సాప్ ను మరియు టెలిగ్రామ్ లింక్ లను ఇప్పటికే సోషల్ మీడియా మరియు ఐ టి డి పి కోఆర్డినేటర్స్ ద్వారా పంపించడం జరిగింది ప్రతి ఒక్కరూ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి రాబోయే 2024 ఎలక్షన్లలో నారా చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చే విధంగా మనం అందరం కలిసి కృషి చేయాలని తెలుగు యువత నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మల్లాల నరసయ్య, పోతుగంటి నరసింహారావు, మాజీ కౌన్సిలర్ పున్నయ్య నాయక్, మద్దిగుంట జగదీష్, గంగురి వెంకట్రావు, యం, వెంకటేశ్వర్లు, పడవల రామకృష్ణ, నూర్ బాషా సుబాని, గొన జయబాబు, చల్లా అంజనేయులు, మల్లేశ్వరరావు, షేక్ నాగారం షరీఫ్, పసుపులేటి లింగేశ్వర రావు, సికా కొండలు, సైదా, అంకాళ్ల అంజయ్య, యెలినేడి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తుల పరిరక్షణపై కలెక్టరుకు ఫిర్యాదు



నరసాపురం, ఏప్రిల్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో మునిసిపల్ ఆస్థులు ఆక్రమణకు గురవుతుంటే మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని విషయం వారి దృష్టికి తీసుకువెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల తీరుపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనమాల శ్రీనివాస్ విమర్శించారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. నరసాపురం పట్టణంలోని మంచినీటి చెరువుకు దక్షిణం వైపున ఉన్న మురుగునీటి బోదెను స్థానికులు యదేచ్ఛగా ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తున్నారని ఈ బోదె గుండా పట్టణ ప్రజల వాడకపు నీరు గోదావరి అవుట్ పాల్ స్లుయుజు ద్వారా గోదావరిలో కలుస్తుందని అటువంటి ప్రధానమైన మురుగుబోదె ఆక్రమణలకు గురై రోజురోజుకు చిన్న డ్రైనేజీగా తయారవుతున్నా మునిసిపల్ అధికారులలో స్పందన లేదని ఆయన విమర్శించారు. అక్రమణాల గురించి తాను స్వయంగా రెండు సార్లు మునిసిపల్ కమిషనరుకు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారికి తెలియజేయగా వారు పరిశీలించి ఆక్రమణ జరిగిన విషయం నిజమేనని ధ్రువీకరించి సంబంధిత ఆక్రమణదారుణ్ణి ఆక్రమణను తొలగించమని చెప్పామని టౌన్ ప్లానింగ్ అధికారి తనకు తెలిపారని కానీ ఈ రోజు వరకు సదరు అక్రమణదారుడిపై చర్యలు తీసుకోలేదని స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదని అన్నారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారికి ఫోన్ చేయగా ఆయన సమాధానం చెప్పకపోవడం చూస్తుంటే మునిసిపల్ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కు అయ్యారా అనే అనుమానాలు కలుగుతున్నాయని శ్రీనివాస్ అన్నారు. మునిసిపల్ ఆస్థుల పరిరక్షణ మునిసిపల్ కమిషనర్ బాధ్యతని కానీ వారు ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని బోదికి కంచె గాని, గోడగాని నిర్మించి పరిరక్షించకపోతే భవిష్యత్తులో బోదె మొత్తం అక్రమణలకు గురై హైదరాబాద్ మహానగరం చిన్నపాటి వర్షాలకే ఏవిదంగా ముంపుకు గురవుతుందో అదేవిదంగా నరసాపురం కూడ ముంపు బారినపడే ప్రమాదం ఉందిని కనుక తక్షణమే ఈ విషయంపై మునిసిపల్ అధికారులు స్పందించి ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకొని మునిసిపల్ అస్థులు పరిరక్షించవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదులో తెలిపామని వనమాల శ్రీనివాస్ అన్నారు.

## జర్నలిస్ట్ పై జరిగిన దాడికి నిరసనగా జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కారంపూడి జర్నలిస్టుల సంఘాలు



కారంపూడి.. ఏప్రిల్25. ..ప్రజా పాలన.. ప్రతినిధి :కారంపూడి సత్యాగ్రహం విలేఖరి కల్లూరి గోపి పై ఒప్పిచర్ల గ్రామానికి చెందిన వంగులూరి ఆది నారాయణ దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యా ప్రయత్నానికి పాల్పడి నందుకు విలేకరులు సోమ వారం నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు తాసిల్దార్ ప్రసాదరావు ఎస్ఐ వి బాలకృష్ణ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సీనియర్ విలేకరులు మాట్లాడుతూ గోపి పై జరిగిన దాడి నీ తీవ్రంగా ఖండించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న పత్రికా విలేకరులు కు విలేకరులపై దాడులు ఖండించారు హత్యా ప్రయత్నానికి పాల్పడిన వ్యక్తిపై రౌడీషీటర్ గా నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు విలేకరి గోపికి ప్రాణహాని అతనివల్ల ఉంది కనుక రక్షణ కల్పించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వార్త విలేఖరి కోటేశ్వరావు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కౌన్సిల్ సభ్యులు మక్బూల్ జానీ భాష జిల్లా ఎలక్ట్రానిక్ కమిటీ మెంబర్ గుట్టపల్లి వెంకటప్పయ్య క్యాపిటల్ వాయిస్ ఎడిటర్ పంగులూరి బుచ్చిబాబు, లీగల్ అడ్వైజర్ శ్రీను, కరుణాకర్, రవికుమార్, ప్రజాపాలన సాయి. నూనె వాసు ,రామారావు ,నాగేశ్వరరావు, రవితేజ, తేజ్ కుమార్,అనిల్, లక్ష్మయ్య, జానీ ,మణికుమార్ , %%. కోటేశ్వరావు, రాజేష్, ఆజేష్, నారాయణ రెడ్డి, జాల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళామణులకు వెన్నుదన్నుగా నిలచింది ఈ ప్రభుత్వం: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



చందర్లపాడు ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో జరిగిన వైయస్ఆర్ సున్నా వడ్డీ పొదుపు సంఘాల సంబరా లను శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గర్భంలో ఉన్న శిశువు మొదలు అవ్వ ల వరకు ప్రతి అడుగులో అక్కా చెల్లెమ్మలకుమన ప్రియతమ ము ఖ్యమంత్రివర్యులు మహిళామణులకు అండగా నిల బడుతున్నారని అన్నారు గత ప్రభుత్వం రద్దుచేసిన సున్నా వడ్డీ పథకాన్నిపునరుద్దరించి,ప్రతియేటా సరై న సమయంలో రుణాలు చెల్లిస్తున్న అక్కా చెల్లెమ్మ లకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే నేరుగా వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా బ్యాంకులకు వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు. మండల పరిధిలోని 1306 స్వయం సహాయక సంఘాల లోని13910 మంది లబ్ధిదారులకు10108991/- రూపాయలు లబ్దిదా రుల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లాసమాఖ్య అధ్యక్షురాలు శాఖమూరి కుమారినందిగామ ఆర్డిఓ రవీంద్ర ,చందర్లపాడు ఎంపీపీ, ఎమ్మార్వో, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, మహిళా సమాఖ్య సభ్యులు, అధికా రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలు మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగో పాల్ తాతయ్య



పెనుగంచిప్రోలుఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి: పె నుగంచిప్రోలు గ్రామం డౌన్ సెంటర్ కు చెందిన దుడ్ల చిన్న వెంకటేశ్వర్లు (బ్యాండ్ మేస్త్రి కొండ) కుమారుడు తరుణ్ కుమార్ వివాహ వేడుకలో టిడిపి జాతి కో శాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తా త య్య పాల్గొనినూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, బీసీ నాయకులు గజ్జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన


సంపాదకీయం

మంగళవారం 26, ఏప్రిల్ 2022


## స్వాతికిరణం సిండ్రోమ్

మజ్రూ సుల్తాన్‌పురి అప్పుడప్పుడే కవిత్వం రాసి పేరు సంపాదిస్తున్నాడు. సుల్తాన్‌పూర్‌లో ఇది కొందరికి కడుపులో గులామ్ బులామ్ రేపింది. ఆ ఊళ్లోనే ఉండే మసియుద్దీన్ మసీ అనే కవిని రెచ్చగొడితే అతను మజ్రూ వెంటబడ్డాడు. మజ్రూ ఏం రాసినా వెక్కిరిస్తూ రాసేవాడు. మజ్రూ బాగా క్షోభ పడ్డాడు. ఇబ్బంది పడ్డాడు. కొన్నాళ్లకు భవిష్యత్తును వెతుక్కుంటూ సుల్తాన్‌పూర్ నుంచి బాంబే వెళ్లాడు. సినీ గేయరచయిత అయ్యాడు. సూపర్ హిట్ పాటలు రాశాడు. సర్వోన్నత 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం అందుకున్నాడు. ఇవాల్టికీ మనం రోజూ మజ్రూని వింటూనే ఉన్నాం. మరి మసియుద్దీన్ మసి సంగతి? మంట వెలిగినట్టు మసి వెలుగునా?మనం కూడా తక్కువ తిన్లేదు. మహా పండితుడు చిన్నయసూరి ఎంతో శ్రమించి, మేధను కరిగించి 'బాల వ్యాకరణం' రాస్తే, ఫస్ట్ ఎడిషన్ వచ్చి రికార్డు స్థాయిలో అమ్ముడు పోతుంటే శిష్టు కృష్ణమూర్తి అనే కవి దానిని 'కాపీ' అని గగ్గోలు లేవదీశాడు. (అబ్రాహ్మణుడైన) చిన్నయ సూరికి అంత సామర్థ్యం ఎక్కడ చచ్చింది అన్నాడు. ఆ కాలంలోని ఒకరిద్దరు గట్టి పండితులు ఈ విమర్శకు వత్తాసు పలికితే చిన్నయసూరి మౌనంగా ఉండిపోయాడు. సత్యాన్ని ఎంత అణుచుదామని చూసినా అది పొట్ట మీదే నేలక్కరుచుకుంటుంది తప్పితే వీపు మీద కాదు. తెలుగు భాషాకాశంలో భాస్కరుడు చిన్నయసూరి. గగ్గోలుదారులు ఆ మార్తాండ తేజానికి నెత్తురు కక్కుకుంటూ నేలకు రాలిపోయారు.పి.శ్రీదేవి రాసిన 'కాలాతీత వ్యక్తులు' నవల సంచలనం. ఒక పరిణీత తప్ప దానిని మరొకరు రాయలేరని చదువరులు గ్రహిస్తారు. 'అబ్బే... ఆ నవలను గోరా శాస్త్రి రాశాడండీ' అని ఆయన అకౌంట్‌లో వేయడానికి చూసే పెద్దమనుషులు ఉన్నారు. గోరా శాస్త్రి తెచ్చిన 'తెలుగు స్వతంత్ర'లోనే ఆరుద్ర 'త్వమేవాహం', ఆలూరి బైరాగి 'నూతిలో గొంతుకలు' వచ్చాయి. అయితే వాటిని గోరా శాస్త్రి రాయలేదట. 'తెలుగు స్వతంత్ర'లోనే వచ్చిన పి.శ్రీదేవి 'కాలాతీత వ్యక్తులు' మాత్రం గోరా శాస్త్రి రాశాడట. ఇంతా చేసి గోరా శాస్త్రి శబ్ద నాటికలు తప్ప ఒక్క గొప్ప నవలను అటెంప్ట్ చేయలేదు. ఆయనకు నవల రాసే ఆసక్తి ఉంటే రాసే చేయి ఊరకే ఉండేది కాదు. కళాకారుల లోకంలో కీర్తి అనే వెలుతురుతో పాటు కల్మషం అనే నీడ కూడా ఉంటుంది. సృజన లోకంలో రాణించాలనుకున్నవారు, రాణించేవారు, వెలిగినవారు, వెలగలేక ఆరిపోయిన, స్టేక్‌హోల్డర్స్ అయిన పాఠకులతో సహా ఈ వెలుగు నీడల ప్రభావానికి ఏదో ఒక సందర్భంలో గురి కాకుండా పోలేదు. శ్రీశ్రీని తగ్గించి శ్రీరంగం నారాయణబాబును నిలబెట్టాలని ఒక వర్గం ఎంత ప్రయత్నించినా శ్రీశ్రీయే మిగిలాడు. చలంను తెలుగు సరిహద్దుల నుంచి తరిమి కొట్టగలిగారుగానీ తెలుగు హృదయాల నుంచి కాదు. చిన్నబుచ్చేకొద్దీ జాషువా పద్యం ఎదిగి పండింది. అయినా సరే మనం గత పాఠాల నుంచి ఏమీ నేర్చుకోలేదు.'సాగర సంగమం'లో తన కళా వికాసానికి వీలు దొరకని కమలహాసన్ తన ఫెయిల్యూర్‌కి కుంగిపోతాడు. ఎవరినీ నిందించడు. కానీ 'స్వాతికిరణం'లో మమ్ముట్టి అలా కాదు. ఆస్తిపాస్తి, పేరు, కీర్తి అన్నీ ఉన్నా తన సమ కళాకారులనే కాదు ఎక్కువ-తక్కువ ప్రతిభ ఉన్నవారిని చూసి కూడా ఓర్వలేకపోతాడు. అతడి ఈరత్యా ఎంత తీవ్రమైనదంటే బంగారు భవిష్యత్తు ఉన్న ఒక బాలకళాకారుడు ఆత్మహత్య చేసుకుని మరణిస్తాడు. ఎదుటివారి ప్రాణాలు తీసేంత, పిచ్చివాళ్లను చేసేంత, జడిసి సాధన విరమింపజేసుకునేంత, వగచి ఒంటరితనంలోకి వెళ్లేంత ఈర్ష్యా ద్వేషాన్ని కలిగి ఉండటం నుంచి కళాలోకం%--% ఆ అసూయాపరుల సంఖ్య ఎంత తక్కువైనా కానీ%--% ఎదగలేక పోతున్నది. సోషల్ మీడియా వచ్చాక ఈ వెర్రి శ్రుతి మించిపోతోంది. నాలుగు వ్యూస్ కోసం 'తేనెమనసులు రామ్మోహన్‌ని సూపర్‌స్టార్ కృష్ణ ఎలా తొక్కేశాడో తెలుసా?' అనే థంబ్‌నెయిల్ పెడితే 'అవునవును... మాకు తెలుసు' అని దయపర్ల వయసు దాటని వారు కూడా కామెంట్లు పెడుతుంటారు. ఇద్దరూ ఒకే సినిమాతో బయలుదేరినా కృష్ణ పద్మాలయ చేరడానికీ, రామ్మోహన్ మాసిన గడ్డంతో రాక్ క్యాజిల్‌లో తారసపడటానికీ కారణం ఎవరికి వారే! మనమే మన గమ్యం. మన ఫలితం.విషాదం ఏమంటే ఈ 'స్వాతికిరణం సిండ్రోమ్' ఇప్పుడు అన్ని సామాజిక దొంతరల్లోనూ నిండి కనపడటం! గతంలో 'నువ్వు బాగుపడితే చూడాలని ఉంది' అని వీధిలో వాళ్లు కూడా అనేవారు. ఇప్పుడు 'నువ్వెలా బాగుపడతావో చూస్తాను' అని ఆత్మీయులే అనుకుంటున్నారు. ఏదో లాటరీ తగిలి రాత్రికి రాత్రి బాగుపడితే ఈరత్యాపడటం సరే. కానీ కష్టపడి పిల్లాడు ర్యాంకు తెచ్చుకున్నా, అమ్మాయికి మంచి సంబంధం కుదిరినా, లోన్ పెట్టి ఫ్లాట్ కొనుక్కున్నా, అప్పోసప్పో చేసి కారు ఇంటికి తెచ్చుకున్నా, మొగుడూ పెళ్లాలు కొట్లాడుకోకుండా ఉన్నా, పిల్లలు బుద్ధిగా మాట వింటూ ఉన్నా, ఆఖరికి మన ఇంట్లో మొక్కలు బాగా పెరుగుతూ ఉన్నా కుతకుతలాడిపోయేవారు, లోలోపల కీడు కోరుకునేవారు, బంధాలను అనుబంధాలను తెంపుకుపోయేవారు, చెడు ప్రచారానికి పూనుకునేవారు, చేతలతో కాకపోయినా మాటలతో హాని చేద్దాం అనుకునేవారు ఉంటే ఇది ఏమి సంస్కారం? ఇది ఏమి సమాజం? ఈరత్యాతో ఒకరి చెడుకు చేసే 'అసత్య వాదన మహాపాపం' అన్నది వేదం. 'గీబత్' (చాడీలు), 'తొహమత్' (లేనివి కల్పించడం) చేసేవారికి నిష్కృతి లేదు అంది ఇస్లాం. 'ఈరత్యాపడువాని ఎముకలు కుళ్లును' అన్నది బైబిల్. ప్రేమించేంత ఐశ్వర్యం లేనప్పుడు హాని చేయలేనంత పేదరికంలో ఉందాం! లోకం అదే బతుకుతుంది.

# వివక్షను బయటి నుంచి చూస్తే ఎలా?



ద్వేషాన్ని, వివక్షను స్వయంగా అనుభవించడం వేరుబీ బయటి నుంచి దాన్ని తెలుసుకోవడం వేరు. భారత్‌లో ఒక ముస్లింగా ఉండటం అనేది ఎలా ఉంటుందో స్వయంగా అలాంటి జీవితాన్ని అనుభవిస్తున్న వారికే తెలుసు. నిరుపేదలూ, నిరక్షరాస్యులైన ముస్లింలు కూడా ఈరోజు ద్వేషాగ్ని బారిన పడుతున్నారు. అయినా మనలో చాలా మందిమి ఇంకా ముస్లింలను ఈ దేశంలో బుజ్జగిస్తున్నారని భావిస్తుండటమే దారుణం. మన దేశంలో ప్రతి రంగంలోనూ ముస్లింల ప్రాతినిధ్యం వారి జనాభాతో పోలిస్తే కింది స్థాయిలోనే ఉందన్నదే నిజం. ఆర్థిక, సామాజిక అంశాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకంటే ముస్లింల పరిస్థితే ఘోరంగా ఉందని సచార్ కమిటీ దశాబ్దిన్నర కాలం క్రితమే తేల్చి చెప్పింది. నిజాలు ఇలా ఉండగా... ఇంత ద్వేషపూరిత వాతావరణాన్ని ఇన్నేళ్లుగా, నిరవధికంగా దేశీయ ముస్లింలు భరిస్తూ ఉండటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? మంచివారు లేచి నిలబడి చెడుకు వ్యతిరేకంగా ఏమీ చేయనప్పుడే సమాజంలో దుష్టత్వం సంభవిస్తుంది. ఈ వారం నేను ఒక ప్రశ్న సంధించాలని అనుకుంటున్నాను. మీరు ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించినట్లయితే, మన దేశంలో ఇవాళ జరుగుతున్న అత్యంత విషాదకరమైన, కలవరపెట్టేటటువంటి పరివర్తనలను మీరు అర్థం చేసుకోవడంలో నా ప్రశ్న మీకు సహాయపడుతుంది. ఈరోజు మన భారతదేశంలో ఒక ముస్లింగా ఉండటం అంటే ఎలా ఉంటుందో నన్ను కాస్త వివరించనివ్వండి. అలాగని నేను సంపన్నులను, ప్రభావశీలురను లేదా బాగా చదువుకున్న ముస్లింల గురించి మాట్లాడటం లేదు. ప్రత్యేకించి తమకు అందుతున్నదానితో బతకడం తప్ప మరేమీ చేయలేని నిరుపేద, నిరక్షరాస్యులైన ముస్లింల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. ముస్లింలలో వీరి జనాభానే అధికంగా ఉంటోంది. వీరిలో ఒకరిగా ఉన్నట్లయితే మనకు ఏమనిపిస్తుంది అనేదే నా ప్రశ్న.

**అనుభవిస్తేనే బాధ తెలుస్తుంది!**

ద్వేషాన్ని, వివక్షను స్వయంగా అనుభవించడం వేరుబీ బయటినుంచి దాన్ని తెలుసుకోవడం వేరు. భారత్‌లో ఒక ముస్లింగా ఉండటం అనేది ఎలా ఉంటుందో స్వయంగా అలాంటి జీవితాన్ని అనుభవిస్తున్న వారికే తెలుసు. కొన్ని నెలలుగా తమను ఊచకోత కోయాలనీ, ముస్లిం జాతినే లేకుండా చేయాలనీ చేస్తున్న పిలుపులను వాళ్లు వింటూ వచ్చారు. అల్లర్లకు తామే కారణమని ఆరోపణలకు గురయ్యారు. వారి ఇళ్లను కూల్చి వేశారు. ఈ చర్యలకు పాల్పడినట్లు రుజువైన వారిని బాధితులు చూస్తుండగానే క్షేమంగా పంపేశారు. ప్రధాని ఆవాస్ యోజన లబ్ధిదారులైన వితంతువులు కూడా బాధితులయ్యారు. పాకిస్తానీ పాటలను విన్నందుకు వారి మైనర్ పిల్లలను నిర్బంధించారు. హిందూ పూజారులం అని చెప్పుకున్న పురుషులు ముస్లింల మహిళలపై అత్యాచారం చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ఇది ఏ రకంగానూ సమగ్రమైన జాబితా కాదు ఇది, ఈ కథనాన్ని రాయడం ప్రారంభించినప్పుడు నా దృష్టికి వచ్చిన అనేక ఘటనలకు సంబంధించిన వివరాల సేకరణ మాత్రమే! మరింత లోతుగా పరిశోధిస్తే ఇలాంటి ఘటనలు ఎన్నో బయటపడే అవకాశం ఉంది. నా ప్రశ్న ఏమిటంటే, ఇలాంటి అనుభవాలు మీకు ఎదురై ఉండి ఉంటే మీరు ఏ అనుభూతి పొంది ఉంటారు అన్నదే.

**వివక్షా, బుజ్జగింపా... ఏది సత్యం?**

నిజంగా విచిత్రమైన విషయం ఏమిటంటే, ఇంత ఘోరంగా ముస్లింల పట్ల వ్యవహరిస్తున్నప్పటికీ మనలో చాలామందిమి ఇంకా ముస్లింలను ఈ దేశంలో బుజ్జగిస్తున్నారని భావిస్తుండటమే! మనం వాస్తవాలను మాత్రమే తెలుసుకున్నట్లయితే, మన దేశంలో ప్రతి రంగంలోనూ ముస్లింల ప్రాతినిధ్యం వారి జనాభాతో పోలిస్తే కింది స్థాయిలోనే ఉందన్నదే నిజం. 2006 సంవత్సరంలోకి వెళ్లి చూసినట్లయితే, ఆర్థిక, సామాజిక అంశాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకంటే ముస్లింల పరిస్థితే ఘోరంగా ఉందని సచార్ కమిటీ తేల్చి చెప్పింది. ఈ ఒక్క వాస్తవమే మనదేశంలో ముస్లింల అసలైన స్థితిగతులను తేటతెల్లం చేస్తోంది. నేను ఆకార్ పటేల్ రాసిన 'అవర్ హిందూ రాష్ట్ర' పుస్తకంపై ఆధారపడి ఈ విషయాలు చెబుతున్నాను. దేశ జనాభాలో ముస్లింలు 15 శాతంగా ఉన్నారు కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింల వాటా 4.9 శాతం మాత్రమే. పారామిలిటరీ సర్వీసులో 4.6 శాతం మంది ముస్లింలు ఉండగా, ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్ ఉద్యోగాల్లో ముస్లింల వాటా 3.2 శాతం మాత్రమే. ఇక సైన్యం విషయానికి వస్తే 1 శాతం మంది మాత్రమే ముస్లింలు ఉన్నారు.దామాషా ప్రాతినిధ్యం ప్రకారం అయితే పార్లమెంటులో 74 సీట్లు ముస్లింలకే ఉండాలి. కానీ 27 మంది ముస్లింలు మాత్రమే ప్రస్తుత పార్లమెంటులో ఉన్నారు. భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో ఒక్క ముస్లిం ముఖ్యమంత్రి కూడా లేడంటే ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. 15 రాష్ట్రాల్లోని మంత్రివర్గాల్లో ఒక్క ముస్లిం మంత్రీ లేరు. 10 రాష్ట్రాల్లో ఒకే ఒక్క ముస్లిం మంత్రి ఉన్నారు. అది కూడా మైనారిటీ వ్యవహారాల ఇన్ చార్జ్ పదవి మాత్రమే వీరికి దక్కుతోంది.

**అందులోనూ అన్యాయమే...**

2014లో గానీ, 2019లో గానీ భారతీయ జనతా పార్టీ తరఫున ఒక్క ముస్లిం కూడా లోక్‌సభ ఎంపీగా లేరు. 1998 నుంచి గుజరాత్ రాష్ట్రం తరపున లోక్‌సభకు గానీ, విధాన సభకు గానీ ఒక్క ముస్లింను కూడా బీజేపీ పోటీలో నిలబెట్టలేదని ఆకార్ పటేల్ తన పుస్తకంలో రాశారు. అంటే గుజరాత్ జనాభాలో 9 శాతం మంది ముస్లింలు ఉన్నా, గత 24 సంవత్సరాలుగా ఒక్క ముస్లిం అభ్యర్థిని కూడా బీజేపీ అటు ఎంపీ స్థానానికి గానీ, ఇటు ఎంఎల్ఏ సీటుకు గానీ పోటీలో నిలపలేదు. ఇలాంటి పచ్చి నిజాలను నేను ఇంకా ఇంకా చెప్పగలను గానీ చెప్పను. నేను చెప్పదలుచుకున్నది చెప్పేశాను. మన రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్ (రా)లో ఒక్క ముస్లింను కూడా నియమించినట్లుగా నేనయితే వినలేదు. ఈ పరిస్థితుల్లో 'రా' సంస్థ ఒక ముస్లిం ఉద్యోగిని కలిగి ఉంటేనే మనం ఆశ్చర్యపడాల్సి ఉంటుంది.అయితే, ఈ వాస్తవాలన్నీ కూడా మనకు బోధపర్చని విషయం ఒకటుంది. ఇంత ద్వేషపూరిత వాతావరణాన్ని ఇన్నేళ్లుగా, నిరవధికంగా భరిస్తూ ఉండటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? మనకు ఈ విషయం నిజంగానే తెలీదు. ఎందుకంటే ఇదంతా మన అనుభవంలోకి రాలేదు కదా! రాజకీయనేతలు నన్ను చెదపురుగు అని పిలుస్తారనీ, బాబర్ సంతానం అని నన్ను వర్గీకరిస్తారనీ, పదేపదే నన్ను పాకిస్తాన్ వెళ్లిపొమ్మంటారనీ నేనయితే ఊహించలేను. కానీ ప్రతిరోజూ మన ముస్లిం సోదరులూ, సోదరీమణులూ ఈ అనుభవాలనే ఎదుర్కొంటున్నారు.

**మౌనమునిత్వం ఇంకా ఎన్నాళ్లు?**

మతద్వేషాన్ని రెచ్చగొడుతున్న వారి మాటలూ, చేతలకూ వ్యతిరేకంగా మాట్లాడాలని కోరుతూ గత వారమే 13 ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉత్తరం రాశారు. ప్రధాని అలా మాట్లాడతారో లేదో నాకయితే తెలీదు. వాస్తవానికి చాలా కాలంగా ప్రధాని మోదీ ఇలాంటి విద్వేష వాతావరణాన్ని రెచ్చగొట్టే వారి వ్యవహారానికి సంబంధించి మౌనం పాటిస్తున్నారని మాత్రం తెలుసు. కారణాలు ఏవయినా కావచ్చు... అత్యంత క్షుద్ర స్వరాలు మాట్లాడటాన్ని అనుమతిస్తూ వాటి ప్రభావం గురించి ప్రధాని పట్టించుకోకుండా ఉదాసీనతను పాటిస్తున్నారు.విజ్ఞానం అనేది తరచుగా వాట్సాప్ మీమ్స్ స్థాయికి కుదించుకుపోతున్న ఈ రోజుల్లో మనందరికీ ఒక విషయం వర్తిస్తుంది. మంచివారు లేచి నిలబడి చెడుకు వ్యతిరేకంగా ఏమీ చేయనప్పుడే సమాజంలో దుష్టత్వం సంభవిస్తుంది. ఈ వాస్తవాన్ని మరింత గంభీరంగా మీరు వర్ణించాలనుకుంటుంటే... జాన్ డానీ చెప్పిన సూక్తిని నన్ను చెప్పనివ్వండి. "ఏ మనిషీ ఒంటరి ద్వీపంలో లేడు. ముస్లింల జీవితాలపై ఈ రోజు మోగుతున్న మృత్యుఘంట రేపు మీ మీదకు కూడా మ్రోగవచ్చు."

# వరి... ఉరి కాకుండా ఆపలేమా?



కొంతకాలంగా తెలంగాణలో వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నలిగిపోతున్న వరి పండించే రైతన్నలకు ప్రత్యామ్నాయం చూపవలసి ఉంది. వరి పండించవద్దని చెప్పడం సరైంది కాదు. వరి కొనుగోలు సమస్య ముఖ్యంగా యాసంగి పంటకు వస్తుంది. కారణం యాసంగిలో వడ్ల మిల్లింగ్‌లో ఎక్కువ నూకల శాతం ఉండడమే. నూక శాతాన్ని తగ్గించుకోవడానికి మిల్లర్లు బాయిల్డ్ రైస్ వైపు మొగ్గు చూపడం వలన కేంద్రం కొనుగోలుకు విముఖంగా ఉంది. రైస్‌కు ఉన్న డిమాండ్ బాయిల్డ్ రైస్‌కు లేకపోవడం, బాయిల్డ్ రైస్ వినియోగం దేశంలో తగ్గుతుండడం కేంద్ర ప్రభుత్వ నిరాసక్తతకు ఊతమిస్తున్నాయి. సమస్యను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సబబు కాదు. రైతుల క్షోభను అర్థం చేసుకుని ఇరు ప్రభుత్వాలూ సానుభూతితో పరిష్కారం కోసం కృషి చేస్తే రైతుల మన్ననలను పొందగలరు. సమస్యకు మూలకారణమైన నూకలు, బాయిల్డ్ రైస్ వినియోగానికి ఉన్న అవకాశాలను పరిశీలించి అమలు చేస్తే, రైతులకు మంచి ధరను అందించవచ్చు. వీటిని వినియోగించి 'ఇథనాల్' తయారీకి మంచి అవకాశం ఉంది. దేశంలో ప్రస్తుతం ఉన్న ఇంధనం కొరత, అధిక ఇంధన ధరలకు ఒక పరిష్కారం కూడా అవుతుంది. పెట్రోల్ కొరత, దాని ఇతర ఉత్పత్తుల ధరల పెరుగుదల వలన, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. బ్లెండెడ్ పెట్రోల్ ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చు. అన్ బ్లెండెడ్ పెట్రోల్‌పై లీటరుకు రెండు రూపాయల అదనపు ఎక్సైజ్ సుంకం ఉండడం వలన, బ్లెండెడ్ పెట్రోల్ వినియోగించడానికి ఆర్థిక ప్రోత్సాహం కూడా ఉంది. ఇథనాల్ ఉపయోగిస్తే రైతులకు మేలుతో పాటు, దేశానికి పెట్రోలియం దిగుమతుల భారం తగ్గుతుంది. దేశంలో 'ఇథనాల్' కొరతను కూడా అధిగమించవచ్చు. కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల విజయవాడలో బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా, వరి ఉత్పత్తులతో ఇథనాల్ తయారీకి, రెండు తెలుగు రాష్ట్రాల్లో అవకాశం మెండుగా ఉందనీ, తయారీకి ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామనీ చెప్పడం కూడా గమనార్హం. ఇథనాల్‌ను రైస్ తయారీలో కూడా మితంగా ఉపయోగిస్తారు. నూకలను, బాయిల్డ్ రైస్‌ను పిండిగా మార్చి ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. చర్మ సౌందర్యానికి ఫేస్‌ప్యాక్, రైస్ బిస్కెట్లు, నిల్వ ఆహార పదార్థాల తయారీలో కూడా బియ్యపు పిండిని వాడుతారు. ఇవే కాకుండా ఇంకా మెరుగైన వినియోగానికి మార్గాలను పరిశోధనల ద్వారా అన్వేషించి ఉపయోగించడం ద్వారా వరి రైతులకు ఊరటనివ్వడమే కాకుండా పారిశ్రామిక ఉద్యోగ అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థికం పరిపుష్టమౌతుంది.

## కనక నాగవరపమ్మ అమ్మవారికి, ఎమ్మెల్యే ఏలూరు ప్రత్యేక పూజలు



వేటపాలెం, ఏప్రియల్ 25, ప్రజాపాలన : వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయితీ, రావూరి పేట లో వేంచేసి ఉన్న, శ్రీ కనక నాగవరపమ్మ అమ్మ వారి దేవాలయంలో, తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల జిల్లా పార్లమెంటు పరిధిలోని ప్రజలందరి శ్రేయస్సు కోరుతూ, బాపట్లలో ప్రారంభించనున్న, పార్టీ కార్యాల యకార్యక్రమం విజయవంతం కావాలని, అలాగే త్వరలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమం, జయప్రదం కావాలని కోరుతూ, పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, రాబోయే 2024 ఎన్నికల్లో,తెలుగుదేశం పార్టీ అఖండ విజయాన్ని సొంతం చేసుకోవాలని, ఎమ్మెల్యే ఏలూరు మనస్ఫూర్తిగా ఆకాంక్ష ను వ్యక్తం చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును,మర్యాదపూర్వకంగా ఆలయ ఈవో జివిఎల్ కుమార్, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి వెంట చినగంజాం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొద వీరయ్య చౌదరి, టిడిపి నేతలు ఉన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆస్తిని వెంటనే సొసైటీ స్వాదీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు



చీరాల, ఏప్రియల్ 25, ప్రజాపాలన :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క 20 కోట్ల ఆస్థి అన్యాక్రాంతం వ్యవహారంలో, రాష్ట్ర గవర్నర్ ఇచ్చిన ఆదేశాలు తక్షణమే అమలు చేయా లని, సొసైటీ ఆస్తిని వెంటనే సొసైటీ స్వాదీనం చేసుకునేందుకు, చర్యలు తీసుకోవాలని కోరుతూ, బాపట్ల జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు కోరారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, చీరాల మునిసిపల్ కమిషనర్ ను, వివరణ ఇవ్వవలసిందిగా ఆదేశించామని, వారి నుండి వివరణ రాగానే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు, భారత న్యాయవాదుల సంఘం జాతీయ నాయకులు బూదరాజు శశికిరణ్, దాసరి ఇమ్మానియెల్, బాపట్ల రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ భట్టు, రెడ్ క్రాస్ సభ్యు లు బాలకృష్ణ, కుంభ శివ తదితరులు కలిసి నివేదిక సమర్పించి, తగినచర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## విద్యుత్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి



చీరాల, ఏప్రియల్ 25, ప్రజాపాలన : బాపట్ల జిల్లా చీరాల మునిసిపల్ కార్యాలయం వద్ద,సి.పీ.ఎం పార్టీ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, పెంచినవిద్యుత్,గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలంటూ, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్,నిత్యావసరవస్తువుల ధరలను విపరీతంగాపెంచి, ప్రజలపై పెనుభారాన్ని మోపిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా, చెత్తపై చెత్తపన్ను, విద్యుత్ చార్జీలు,ఆస్తిపన్నులు,ఆర్టీసీ చార్జీలు భారీగా పెంచి జనంపై మరింత భారాలు మోపే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అదాని, అంబానీలకు దాసోహంగా మారి, సామాన్య ప్రజల పై అధిక ధరలను మోపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో, ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి పీ ఎం పార్టీ నాయకులు ఎన్.బాబూరావు,ఎమ్ వసంతరావు,దేవతోటి నాగేశ్వరరావు,సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ బాబు, ప్రజాసంఘాలనాయకులు శీలం రవికుమార్, సీఐటీయూ నాయకులు బి.సుబ్బారావు, కరి ఆంజనేయులు, ఐద్వా నాయకురాలు వి.కొటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో వైయస్సార్ సున్నా వడ్డీ పథక కార్యక్రమాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 25: మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని కైకాల కళామందిర్ లో వైయస్సార్ సున్నా వడ్డీ పథక కార్యక్రమాలు సందడి వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రెండు కోట్ల 77 లక్షల సున్నా వడ్డీ నగదు చెక్కును పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాదాసు వెంకట లక్ష్మితో కలిసి మెప్మా పిడి విశాలాక్షి స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. రాష్ట్రంలోని పేద ,మధ్యతరగతి వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు 12వేల615 కోట్ల నగదును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసినట్లు మెప్మా పిడి విశాలాక్షి తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నగదును స్వయం సహాయక సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని పిడి సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి. నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ జ్యోతుల సత్య వేణి, మేప్మా శ్రీధర్ , పురపాలక సంఘ ఆర్పి లు, వేలాదిగా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమం లో వినతి పత్రం అందజేసిన టీకే విశ్వేశ్వరరెడ్డి




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం నాడు గోదావరి పరిరక్షణ సమితి చైర్మన్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో కమిషనర్ దినేష్ కుమార్ ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమం లో వినతి పత్రం అందజేసినారు.గతంలో రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ విజయ రామరాజు ఉండగా గోదావరి నదిలో చెత్త క్లీనింగ్ నిమిత్తం %శీఅస్త్రషి% వారు డి.ఎం.ఆర్. శేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చేతుల మీదుగా అప్పటి మున్సిపల్ కమిషనర్ విజయ రామరాజు కి 50 లక్షల రూపాయలను చెక్కు ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కి ఇవ్వడం జరిగినది అని చెబుతూ గోదావరి నదిలో చెత్త ని క్లీన్ చేయడానికి ట్రైల్ రన్ గా అప్పటిల మున్సిపల్ కార్పొరేషన్ వారు ఒక మిషన్ ని తీసుకొచ్చి కొన్ని రోజులు గోదావరి నది లో మున్సిపల్ కార్యాలయం ద్వారా క్లీనింగ్ చేయించడం జరిగింది. ఆ తర్వాత ఆ క్లీనింగ్ ట్రైల్ రన్ మిషన్ కానీ, కొత్త మిషన్ కానీ గోదావరి నది క్లీనింగ్ నిమిత్తం ఉపయోగించిన దాఖలాలు కనపడలేదు. మున్సిపల్ కమిషనర్ వారు రాజమహేంద్రవరం ప్రజల యందు దయవుంచి తక్షణం గోదావరి నదిలో క్లీనింగ్ మిషన్ ని గోదావరి నది రేవుల దగ్గర నదిలో శుభ్రపరచడానికి పెట్టించవలసినదిగా కోరినారు. గోదావరినది క్లీనింగ్ నిమిత్తం ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం వారు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కి 87 కోట్లు రూపాయల ఫండ్ పంపిఉన్నారని చెబుతూ ఆ ఫండ్ ని గోదావరి నది క్లీనింగ్ కి ఏ విధముగా ఉపయోగించ దలిచారో రాజమహేంద్రవరం ప్రజలకు తెలియపరచ వలసిందిగా మున్సిపల్ కమిషనర్ వారిని విశ్వేశ్వర్ రెడ్డి కోరినారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్ కి విశ్వేశ్వర్ రెడ్డి పూల గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## చలో సీఎంవో కార్యక్రమానికి, అనుమతి లేదు.. అందరూ సహకరించాలి: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



చీరాల, ఏప్రియల్ 25, ప్రజాపాలన : సిపిఎస్ రద్దు డిమాండ్ తో యుటిఎఫ్ వారి ఆధ్వర్యంలో, చేపట్టదలచిన చలో సీఎంఓ కార్యక్రమానికి అనుమతి లేనందున, సదరు కార్యక్రమానికి , వెళ్ళు సభ్యులను నిలువరించుటకు, జిల్లా వ్యాప్తంగా, వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలోని, బస్టాం డ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ల వద్ద, జాతీయ రహదారిపై పికెట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీరాల రైల్వే స్టేషన్, బస్టాండ్, పేరాల గేట్ మరియు బాపట్ల రైల్వే స్టేషన్ లలో, ఏర్పాటు చేసిన పికెట్స్ లను, జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు.ఈ క్రమంలో ఎస్పీ చీరాల బస్టాండ్ లో ఉన్న విజయవాడకు వెళ్ళు బస్సులలో, తనిఖీలు నిర్వహించి, ప్రయాణికు ల యెక్క వివరాలు స్వయంగా తెలుసుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ, యుటిఎఫ్ నాయకులు తలపెట్టిన చలో సీఎంఓ కార్యక్రమానికి, పోలీస్ వారి నుండి ఎలాంటి అనుమతులు లేని కారణంగా, మరియు వారు నిర్వహించే చలో విజయవాడ కార్యక్రమంలో, అసాంఘిక శక్తులు చొర బడి,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని, విజయవాడలో సెక్షన్ 144 మరియు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ,అమలు లో ఉన్నదని ఉద్యోగులు, ఈ కార్యక్రమంలో పాల్గొనరాదని, ఒకవేళ ఎవరైనా పాల్గొంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఉద్యోగులకు మరియు యుటిఎఫ్ నాయకులకు నోటీసులు జారీ చేశామని, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలోని చీరాల డీఎస్పీ పి . శ్రీకాంత్,ఎస్ బి.సి.ఐ.ఏ .శ్రీనివాసరావు, మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి వార్ల కల్యాణ మహోత్సవం



వేటపాలెం, ఏప్రియల్ 25, ప్రజాపాలన : వేటపాలెం మండలం,రామన్నపేట పంచాయతీ, రామన్నపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి, చీరాల వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి మరియు మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ హాజరైయ్యారు. ఆమంచి కృష్ణమోహన్, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి కళ్యాణం చేస్తున్న హరిబాబు,మానస లని ఆశీర్వదించారు. అమ్మవారి పుట్టింటివారు అయిన, బులసల సాంబ శివరావు, రామలింగేశ్వరరావు ప్రసాదరావులు,పసుపు కుంకుమతో, ఊరేగింపుగా దేవస్థానం చేరుకొని, అమ్మ వారి కల్యాణాన్ని,అత్యం త భక్తి శ్రద్ధలతో జరిపించారు.సుమారు 1500 మంది భక్తులకు దేవస్థాన కమిటీ వారు మరియు దాతల సహకారంతో, అన్న సంతర్పణ కార్య క్రమం,ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవం తర్వాత అమ్మవారి ఊరేగింపు, కటారి వారి పాలెం వారిచే కోలాటం,భజన తదితర కార్యక్ర మాలు ఘనంగా జరిగాయి.వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, బండ్ల బాబు,బులసల రామలింగేశ్వర రావు, లక్ష్మి ప్రసాద్ రావు, సాంబశివరావు,ఎల్లమంద, శ్రీనివాస రావు, బాబు రావు, ప్రసాదరావు, సురేంద్రబాబు, జనార్దన్ రావు, భాస్కర రావు, కిషోర్,సురేష్ జోగేంద్ర బాబు రాజ్ కుమార్, తులసి బాబు, సుబ్బయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నాయకుల అరెస్టులు అక్రమం: యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.జానీ భాషా



చీరాల, ఏప్రియల్ 25, ప్రజాపాలన : న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే, అకారణంగా నిర్బంధించి అరెస్టు చేయడం దారుణమని, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీభాషా ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, సి పి ఎస్ రద్దు కోరుతూ, విజయవాడ సీఎంఓ కార్యాలయం ముట్టడిలో పాల్గొనకుండా, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకత్వాన్ని గృహ నిర్బందా లతోను, అక్రమ అరెస్టులతో నిర్బంధించడాన్ని,ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరుపున,తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు తెలిపారు. చీరాల వన్ టౌన్ , టూ టౌన్, రూరల్, వేటపాలెం ,పర్చూరు , ఇంకొల్లు, కారంచేడు , బాపట్ల మొదలైన చోట్ల, సుమారు 150 మంది ఉపాధ్యాయులను, అక్రమంగా అరెస్టు చేసి, రాత్రంతా పోలీస్ స్టేషన్ లోనే నిర్బంధించారు. ఉపాధ్యాయులపై పోలీసుల ద్వారా, ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టడాన్ని నాయకులు ఖండిస్తున్నారు. అరెస్టు అయితే చేస్తే చేశారు కా నీ, సిపిఎస్ ఎప్పుడు రద్దు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. మరో ప్రత్యామ్నాయం లేకుండా, వెంటనే సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీ బాషా, జి సూరిబాబు, కుర్రా శ్రీనివాసరావు, భవానీప్రసాద్, ఎస్వీ సుబ్బారెడ్డి, ప్రసాద్, రాజవర్ధనరావు, చంద్రారెడ్డి , సాంబ, నాగరాజు, చిరంజీవి, రాంబాబు, రాజకుమార్ ఉన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 25: గుడివాడ మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీ ని దేవాదాయశాఖ తనిఖీ అధికారి వి. సుధాకర్ సమక్షంలో తెరిచి సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ అధికారులు ప్రసాద్, షణ్ముగ నటరాజన్, దేవస్థాన పాలకవర్గం కమిటీ పర్యవేక్షణలో భక్తులచే హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరునెలల ఇరవై రోజుల తర్వాత నేడు హుండీని తెరిచి లెక్కించగా 5 లక్షల, 38వేల,236 ఆదాయం వచ్చినట్లు దేవదాయ శాఖ తనిఖీ అధికారి సుధాకర్ తెలియజేశారు. దేవస్థానంలో తుదిదశకు చేసుకొని మెరుగులు దిద్దుకుంటున్న కాలక్షేప మండప నిర్మాణం పూర్తి కావడానికి భక్తులు, దాతలు తమ వంతు సహకారం అందించాలని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు , దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పాస్ పుస్తకం పొందడానికి చెప్పులు అరగ వలసిందేనా?



నందిగామ ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో అడవిరావులపాడు కు చెందిన రైతు గాడి పర్తి శ్రీనివాసరావు తన కుమార్తెకు ఐదు నెలల క్రితం పాస్ బుక్ కు అప్లై చేయగా ఐదు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటున్న రెవెన్యూ అధికారులుదీంతో విసిగిపోయిన అతను స్పందన కార్యక్రమం లో ఏదైనా సమస్య పరిష్కారం దొరుకుతుందని ఆర్ డి ఓ ఆశ్రయించాడు.ఆర్డీవో రవీందర్రావు కు ఫిర్యాదు చేయగా వెంటనే ఆయన స్పందించి సంబంధిత అ ధికారులను పిలిపించి సమస్యను వెంటనే పరిష్క రించాలని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చే శారు సాధ్యమైనంత త్వరగా పాస్ బుక్కు అందేలా చూస్తామన్నారు. ఇప్పటికైనా ఇతని సమస్యకు పరి ష్కారం తొందరగా లభిస్తుందో లేదో కాలమే నిర్ణ యి స్తుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కు ను లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను



వత్సవాయి ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: మం డల పరిధిలోని మల్కాపురం గ్రామానికి చెందిన ను కపోగు లక్ష్మీపతి,నుకపోగు పిచ్చయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదా రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భాను అందజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయ న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి పేదలకు ఆర్థిక సహాయం అందు తుం దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పెరిగిన ధరలు తగ్గించాలి: వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా



కారంపూడి... ఏప్రిల్25.. .ప్రజాపాలన... ప్రతినిధి. :పట్టణంలోని సచివాలయం వద్ద పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ విద్యుత్ ఛార్జీలు కాంప్లెక్స్ ఎరువులు నిత్యావసర సరుకులు ధరలను తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మండల సహాయ కార్యదర్శి కే వెంకట శివయ్య టౌన్ కార్యదర్శి హనుమంతరావు ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరి శ్రీను కొదమగుండ్ల కార్యదర్శి ఎం చిన్న కోటిరెడ్డి లెనిన్ సిపిఎం నాయకురాలు జె పద్మ వామపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొటిక్,ఎంబ్రాయిడరీ షాపు ను ప్రారంభించిన ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు

నందిగామ ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణం లోని గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ నందు పెనరవేల్లి నందీప్ నూతనంగా ఏర్పాటుచేసిన నవత బొ టిక్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ షాప్ ను శాసన స భ్యులు మొండితోక జగన్మోహనరావు ప్రారంభిం చి, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్కడ మల్లీ శేఖర్ బాబు ఆయన బంధువులు లు స్థానిక వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం



రుద్రవరం ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: రుద్రవరం గ్రామం లో నూజివీడు కంటి ఆసుపత్రి వారి సహకా రంతో ఎస్ డి ఎ ఏ చర్చ్ అధ్వర్యంలో ఉచిత కంటి ప రీక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్య క్రమం లో 120 మందికి పరీక్షలు నిర్వహించ గా4 9 మందికి ఆపరేషన్ అవసరమైంది.వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లుచేసి మందులు, కళ్ళ జోళ్లు అందిం చబడుతుందని తెలిపారుఈ కార్యక్రమానికి సర్పంచ్ ముప్పాళ్ళ కోటయ్య, గ్రామ వైసీపీ కన్వీనర్ జిల్లెపల్లి రాముగారు, గ్రామ యువ నాయకుడు జిల్లేపల్లి వెం కటేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహకులుపాస్టర్ స్వా మి ఎస్.డి.ఎ సమన్వయ కర్త పాపట్ల శ్రీను , సంఘ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీరాల సెబ్ అధికారుల మెరుపు దాడులు - 350టన్నుల అక్రమ ఇసుక డంప్ సీజ్



చీరాల, ఏప్రియల్ 25, ప్రజాపాలన : చీరాల మండలం బోయినవారిపాలెంలో, మూడువందల యాభై టన్నుల అక్రమ ఇసుక డంప్ బయట పడింది. చీరాల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమయ్య, సోమవారం ఉదయం ఆ గ్రామంలోని పొలాలపై మెరుపుదాడి చేసి, ఈ ఇసుక డంప్ ను గుర్తించారు. స్థానిక వీఆర్వో, మహిళా పోలీసుల సమక్షంలో ఆ డంప్ ను ఆయన సీజ్ చేశారు. స్టువర్టుపురం కు చెందిన ముగ్గురు వ్యక్తులు, ఇక్కడి పొలాలలో అక్రమంగా ఇసుకను తవ్వి, ఈడంప్‌ను ఏర్పాటుచేసుకుని, ట్రాక్టర్ల ద్వారా రాత్రిపూట అక్ర మంగా తరలించుకుపోతున్నారని, సీఐ సోమయ్య వివరించారు. వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అత్యుత్తమ పాత్రికేయుడు ఈదా రాంబాబు: ఎమ్మెల్యే పేర్ని నాని




మచిలీపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన :పాత్రికేయ వృత్తిలో ఎంతో నిస్వార్థంగా సమాజ హితం కోరి,అక్షరాన్నే నమ్ముకున్న అత్యుత్తమ పాత్రికేయుడు ఈదా రాంబాబు అని, నవతరం జర్నలిస్టులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రివర్యులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) కొనియాడారు. ఆదివారం రాత్రి స్థానిక జిల్లాకోర్టు కూడలిలో గల కె.ఎల్. గ్రౌండ్ ఫంక్షన్ హాల్లో సీనియర్ జర్నలిస్టు ఈదా రాంబాబు ప్రధమ వర్ధంతి సభను సీయోను ప్రార్ధనా మందిరం సంఘ కాపరి పి.డి.వి. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ జ్ఞాపకార్థ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. తొలుత ఈదా రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని మాట్లాడుతూ, పాత్రికేయ విలువలకే కాదు సమాజ విలువలకు కూడా కట్టుబడిన వ్యక్తి ఈదా రాంబాబు అని ప్రశంసించారు. తన తోటివారికి సహాయపడే గుణం మెండుగా వుండే ఆయనలో చెరగని చిరునవ్వు దేవుడిచ్చిన ఒక ప్రత్యేక ఆభరణం అని అన్నారు. చిన్నా పెద్ద అనే బేధం లేకుండా అందరితో ఎంతో ఆత్మీయంగా ఆప్యాయంగా మెలిగే స్నేహశీలి ఈదా రాంబాబు అని అందుకే ఆయన మన మనస్సులలో ఎప్పటికీ చిరస్మరణీయుడని అన్నారు. మూడు దశాబ్దాలపాటు వివిధ పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయునిగా ఈదా రాంబాబు వర్తమాన పరిణామాల నేపథ్యంలో కథనాలు రాసేవారని తెలిపారు. సమాజాన్ని అన్ని కోణాల్లో రకరకాలుగా పరిశీలించి వాస్తవ వార్తలు రాసేవారని, కేవలం అక్షరాన్నే నమ్ముకుని జీవితం గడిపిన వ్యక్తి అని కొనియాడారు. భౌతికంగా ఆయన మన మధ్య లేరంటే ఇప్పటికి తాను నమ్మలేకపోతున్నట్లు అన్నారు. ఈదా రాంబాబు తనకు 1990 దశకంలో కృత్తివెన్నులో మరో జర్నలిస్ట్ మిత్రుడు ఐజక్ ద్వారా పరిచయం అయ్యారని పాత్రికేయ వృత్తి పట్ల అంకితభావం, ప్రభువు పట్ల భక్తిశ్రద్ధలతో ఒక అర్థవంతమైన జీవితం గడిపేరని ఆయన ఆదర్శవంతమైన జీవన విధానంతో పదిమందికి తన మంచి స్మృతులను మిగిల్చి వెళ్లారని ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. అనంతరం పెన్ జావి వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈదా రాంబాబు ఒక నిజాయితీగల అక్షర తపస్వి అని కొనియాడారు. సమాజాన్ని ప్రభావితం చేసే అనేక విషయాలు వెలుగులోనికి తీసుకువచ్చారని అన్నారు. ప్రజా సమస్యలు పత్రికాముఖంగా ప్రచురించి వాటి పరిష్కారానికై పాకులాడేవారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ పరమైన విషయాలు నిశితంగా పరిశీలించేవారన్నారు. నిబద్ధతకు అసలైన గురువు ఆయన అని పేర్కొన్నారు. ఈదా రాంబాబు పేరుతో వారి కుటుంబసభ్యులు డేవిడ్ ఫౌండేషన్ ఏర్పాటుచేయడం ఎంతో అభినందనీయమన్నారు. తమ జర్నలిస్ట్ యూనియన్ తరుపున ప్రతి ఏటా 20 వేల రూపాయలతో ఒక పురస్కారం ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ది సొల్యూషన్ పత్రిక ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ బొకినాల అబ్రహాం మాట్లాడుతూ,జర్నలిస్ట్ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు ఈదా రాంబాబు జ్ఞాపకాలు ఇంకా పచ్చగానే ఉన్నాయన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు ఆయన నిస్వార్థ గుణం, మంచితనం నిజాయితీని ఆదర్శంగా తీసుకుని వృత్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పలువురు సంఘకాపరులు ఈదా రాంబాబుతో తమ సువార్త పరిచర్య అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ భాషా దంపతులు, బంజర థామస్ నోబుల్, సీనియర్ పాత్రికేయులు సనకా వెంకట నాగ ప్రసాద్, తాతయ్య మోడీ పలువురు పాత్రికేయులు, వివిధ చర్చి సంఘకాపరులు, కుటుంబసభ్యులు బంధుమిత్రులు, ఉపాధ్యాయ నేతలు సన్నిహితులు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మలేరియా అవగాహన



గోకవరం ప్రజాపాలన ఏప్రిల్ 25: ది.25.04.2022 న ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గోకవరం మండలం గోకవరంప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థుల కు అవగాహన మరియు మలేరియా కార్యక్రమం గూర్చి స్లొగన్స్ చెప్పించడ మైనది. ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ. మేరీ కృప,ఎమ్. పి. హెచ్. ఈ. ఓ. వై. యెస్.రాయుడు మాట్లాడుతూ దోమ కుట్ట గూడదు దోమ పుట్టకూడదని అందరితో నినాదాలు చేయిస్తూ మలేరియా నిర్మూలన లో రాష్ట్ర స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ అత్యుత్తమ ప్రతిభ కనపరచినదని వెయ్యి మంది జనాభాకు ఒక్క మలేరియా పాజిటివ్ కు తగ్గించడంలో సఫలమైన దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ చిమ్మరాజుదొర,పి. ఈ. టి. రవికుమార్ మరియు వైద్య సిబ్బంది హెచ్. ఈ. శైలజ,యెస్. టి. యెస్. శ్రీనివాస్, హెల్త్ సూపర్ వైజర్లు అశోక్ వర్ధన్, సుజాత,ఏ. ఎన్. ఎమ్. శిరోమణి, హెల్త్ అసిస్టెంట్స్ పవన్, రమణ, పూడి అప్పారావు, విశ్వనాధం ఆశాలు పాల్గొన్నారు

## రాజుపాలెం మండలం తాసిల్దార్‌గా నగేష్



ప్రజాపాలన రాజు పాలెం : రాజుపాలెం మండలం తాసిల్దార్ గా కటకం నగేష్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు రాజుపాలెం తాసిల్దార్ గా పనిచేసిన శివారెడ్డి సత్తనపల్లి బదిలీ కాగా సత్తెనపల్లిలో తాసిల్దార్ గా విధులు నిర్వహించిన కటకం నగేష్ రాజుపాలెం తాసిల్దార్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ నరేష్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు రెవెన్యూ సమస్యలతోపాటు సచివాలయాలకు వచ్చే రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టి సకాలంలో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు

## పార్స్ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు నియామకం



ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మీ, గొర్లి సూరిబాబు నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు గొర్లి సూరిబాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు .

## పార్స్ విశాఖ ఉత్తర నియోజకవర్గం విద్యార్థి విభాగానికి అధ్యక్షులు షేక్ హుస్సేన్ నియామకం



ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విశాఖ ఉత్తర నియోజకవర్గం విద్యార్థి విభాగానికి షేక్ హుస్సేన్ నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం విద్యార్థి విభాగానికి అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మీ, షేక్ హుస్సేన్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు షేక్ హుస్సేన్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది



ప్రజాపాలన రాజుపాలెం : రాజుపాలెం లో మలేరియా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి. కృష్ణ కుమార్ మాట్లాడుతూ దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండండి, దోమల నుండి రక్షణ పొందండి అని డాక్టర్ గారు తెలియ పరిచారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది, దోమలు నియంత్రణ మన అందరి బాధ్యత అని అన్నారు. ఇంకా ఆకుల గణపవరం,రెడ్డిగూడెం అనుపాలెం,కోటనేమాలిపురి,కొండమోడు గ్రామాలలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఆరోగ్య పర్యవేక్షకులు జీవన్,గంగాధర్, ఉదయలక్ష్మి,దుర్గాకుమారి, ఎమ్. ఎల్. ఎచ్. పి. లు రాజేశ్వరి,ప్రియదర్శిని, దేవ నాయక్ ,పావని,మహిళ ఆరోగ్య కార్యకర్తలు భాను,శారద,సునీత, హెల్త్ అసిస్టెంట్ లు రాజు,సుబ్బారెడ్డి పాల్గున్నారు.

## గ్రామాలలో తెదేపా బాదుడే బాదుడు ప్రచారం



నరసాపురం, ఏప్రిల్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం దర్భరేవు, మరితిప్ప గ్రామాలలో సోమవారం మండల తెదేపా అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని ఇంటింటా బాదుడే బాదుడు కరపత్రాలను పంచిపెడుతూ వైసిపి ప్రభుత్వం యొక్క దోపిడీ విధానాలను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు ఆకన సుబ్రమణ్యం, సంధి నరసింహారావు, గుత్తుల రాధాకృష్ణ, జగన్, మన్నే కోటేశ్వరరావు, సూర్యనారాయణ, శంకరపు వెంకటేశులు, కారేపల్లి వాసు, పోలవరపు సుభాష్, నక్కా ఆనందబాబు, వడ్డి ముక్తేశ్వరరావు, మన్నే బాలకృష్ణ, మన్నే ఏసుబాబు, కొట్టు సత్యనారాయణ, ఉంగరాల ఏడుకొండలు, మన్నె రామకృష్ణ, గొర్ల సూర్యనారాయణ, చిమ్మిల్లి శ్రీనివాస్, గొర్ల రామకృష్ణ, గొర్ల వెంకటేశ్వరరావు, కైలా వెంకటేశ్వరరావు, దొండపాటి రత్నరాజు, గుత్తుల ఏసు, కొప్పాడి శ్రీను, జల్లా లవరాజు, సజ్జా నరసింహమూర్తి, బొల్లంపల్లి విశ్వేశ్వరరావు, బొల్లంపల్లి వెంకట సుబ్బారావు, చుండ్రు మునేశ్వర రావు, ఉంగరాల గంగయ్య, తమ్మిన లక్ష్మీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం సీఐ కోమాకుల శివాజీని అభినందించిన ఎస్పీ సిద్దార్థ కౌశిల్



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 25:గన్నవరం మండలం కేసరపల్లి వద్ద సీఐ కోమాకుల శివాజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాహనాలు తనిఖీలను జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశిల్ పరిశీలించారు. సావారిగూడెం వెళ్లే రోడ్ నుండి ఆజనేయస్వామి గుడి వరకు నడుచుకుంటూ వాహనాలను ఎస్పీ పరిశీలించారు. సామాన్య ప్రయాణికులకు ఎటు ఇబ్బంది కలుగకుండా మూడు లైన్ లుగా డివైడ్ చేసి తనిఖీలు చేస్తున్న తీరుకు గన్నవరం సీఐ శివాజీతో పెనమలూరు సీసీఎస్ సీఐ ప్రసాద్ గన్నవరం ఎస్ ఐ రమేష్ బాబు, సిబ్బందిని ఎస్పీ సిద్దార్థ కౌశిల్ అభినందించారు.

## గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఆర్డిఓ పద్మావతి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 25: సోమవారం గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ ఆర్డిఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యల అర్జీలను ఆర్డిఓ పద్మావతి కి అందజేశారు. న్యాయబద్ధమైన ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని , ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీలేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆర్డీవో పద్మావతి అన్నారు. డివిజన్ పరిధిలో స్పందన గ్రీవెన్స్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికార యంత్రాంగాన్ని ఆర్డీవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ల కుమార్ రాజా



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్25:ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో కొడాలి డేవిడ్ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ వర్ల కుమార్ రాజా వారితో పాటు శ్రీకాకుళం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,రాజా అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి



కారంపూడి.. ఏప్రిల్25...ప్రజాపాలన... ప్రతినిధి.:పట్టణానికి చెందిన కాల్వ ఏసుపాదం కుమారుడు బాబు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వై. యస్. ఆర్. సి. పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఈ కార్యక్రమంలో కారంపూడి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలి

**శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు**



చీరాల, ఏప్రియల్ 25,ప్రజాపాలన : దుగ్గిరాల గోపాలకృష్ణయ్యని ఆదర్శంగా తీసుకుని, భారతదేశంలోనే చీరాల పట్టణం ఉన్నతస్థాయికి ఎది గే విధంగా, చీరాలశాసనసభ్యులు కరణంబలరామకృష్ణమూర్తి సహకారంతో, చీరాల మరింత అభివృద్ధి సాధించాలని, మనస్పూర్తిగా ఆకాంక్ష ను శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు వ్యక్తం చేశారు. ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య చేపట్టిన చీరాల పేరాల ఉద్యమం నేటి తో101వ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, చీరాలలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్య విగ్రహానికి శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివ లస దేవరాజు మాట్లాడుతూ, ఈ రోజు భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో చీరాల-పేరాల పట్టణానికి ఎంతో గుర్తింపు తెచ్చినటువంటి రోజు అని మరియు మహాత్మా గాంధీకి స్పూర్తిని ఇచ్చినటువంటి, చీరాల పేరాల ఉద్యమం మొదలైన రోజు ఈ రోజు అని తెలిపారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్యని ఆదర్శంగా తీసుకుని, భారతదేశంలోనే చీరాల పట్టణం ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా,ముఖ్యంగా విద్యా, వైద్య ,వ్యాపార, చేనేత రంగాలలో చీరాల ముందుండాలని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి సహకారం తో చీరాల మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి ,సూర్య, ఆదినారాయణ రెడ్డి నరేంద్ర పాల్గొన్నారు.

## గుమ్మల్ల దొడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల అభినందన సభ



గోకవరం ప్రజా పాలన విలేఖరి ఏప్రిల్ 25 :గోకవరం మండలం గుమ్మల్ల దొడ్డి గ్రామంలో స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో పి ఎం సి అధ్యక్షులు చిన్ని ఆధ్వర్యంలో 10 తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎం సి అధ్యక్షులు చిన్ని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలనే పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు వేయిస్తాను అని చిన్ని మరియు 9 వార్డ్ నెంబరు వెంకటేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి ఎం సి సభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## నూతన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

కారంపూడి.. ఏప్రిల్25..ప్రజాపాలన... ప్రతినిది:పట్టణంలో నీ మాచర్ల రోడ్ లో నీ జ్యోతి ఆర్ట్స్ ప్రకన నూతన వైయస్సార్ కాంగ్రెను పార్టీ కార్యాలయం ప్రారంభించారు ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



నరసాపురం, ఏప్రిల్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరమని జెడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు మండలంలోని చిట్టవరం గ్రామానికి చెందిన ఎడ్ల కనకరాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన రూ. 32 వేల రూపాయిల చెక్కును పార్టీ నేతలతో కలిసి బొక్కా రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల కనకరాజు కుటుంబ సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుకు, ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామసర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్కా లక్ష్మీనారాయణ, మండల ఎస్సిసెల్ అధ్యక్షుడు కాకిలేటి ఆనంద్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు నల్లి.జే.వి.ఆర్, సీతారాంపురం సర్పంచ్ దొండపాటి వెంకట్, ఆత్మ చైర్మన్ కడలి రాంబాబు, చెరుకూరి ప్రసాదరాజు, 7వ వార్డు మెంబర్ తనుకుల జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ వడ్డీలకు ఆశపడి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు :పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా . నరసరావుపేట.ఏప్రిల్ 25(ప్రజాపాలన ప్రతినిధి):ప్రజలు అధిక వడ్డీ వస్తుందని ఆశపడి డబ్బులు ఇచ్చి మోస పోతున్నారని పల్నాడు జిల్లా ఎస్ పి రవి శంకర్ రెడ్డి అన్నారు సోమవారం లిస్పందనా కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా పోలీస్ అధికారులు..లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట డీఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్పందనా కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిదిశా డిఎస్పీ రవిచంద్ర మరియు ఎస్బి డిఎస్పీ కమలాకర్ . స్పందనా కార్యక్రమానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు రావడం జరిగినదని,సదరు ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించవలసినదిగా ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగినదని ఎస్పీ తెలిపారు. ఈ వారం స్పందనా కార్యక్రమానికి నగదు లావాదేవీలు,ఆస్తి తగాదాలు,కుటుంబ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా రావడం జరిగినదని తెలిపారు. కొన్ని నగదు లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించగా,ఫిర్యాదు దారులు ఎక్కువ వడ్డీకి ఆశపడి నగదు అప్పు ఇచ్చి మోసపోయినట్లు తెలుస్తుంది కావున ప్రజలు ఎక్కువ వడ్డీకి ఆశపడి,నగదు అప్పుఇచ్చి మోసపోవద్దు అని హితవు పలికారు.స్పందనా కార్యక్రమానికి హాజరైన ప్రజలు తమ ఫిర్యాదులను వ్రాసుకోవడంలో పోలీస్ సిబ్బంది తమ సహకారాన్ని అందించినారు. స్పందనా కార్యక్రమానికి హాజరైన ప్రజలకు భోజన సదుపాయాలను పోలీస్ అధికారులు కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, డీఎస్పీ లతో పాటు పల్నాడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ విజయ చంద్ర పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాల కరపత్రం విడుదల



కంచికచర్ల ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి:శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు తమ హక్కుల సాధన పరిరక్షణ కోసం దీక్ష పూనిన రోజే మేడే అని ఆశ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కమల అన్నారు. మేడే వారోత్సవాల జయప్రదం చేయాలని కోరుతూ కంచికచర్ల, పెండ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల ఆశ వర్కర్లు, వివిధ కా ర్మిక సంఘాలు సమావేశం స్థానిక సిఐటియు కార్యాల యంలో సోమవారం జరిగింది. యూనియన్ మండల శాఖ కార్యదర్శి పుల్లమ్మ అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఆమె మాట్లాడారు. మే ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే జెండా ఆవిష్కరణలో ర్యాలీ సభల లో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాల ని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం యావత్ కార్మిక వర్గం ఢిల్లీలో రైతాంగ పోరాట స్ఫూర్తి ని తీసుకుని పోరాటలోకి రావాలన్నారు. ఎనిమిది గం టల పని విధానాన్ని 16 నుండి 18 గంటల వరకు పెం చుతూ మోడీ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని కార్మికు లు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు , రోజ్ మేరీ, వాకర్స్ వర్క ర్స్ యూనియన్ నాయకులు ఆశీర్వాదం, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# బి.జె.పిని ఇంటికి సాగనంపే వరకు పోరాటం




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 25: దేశంలో కార్మికులు కర్షకులు రైతులు ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపిని ఇంటికి సాగనంపే వరకు కమ్యూనిస్టుల ప్రజా పోరాటం ఆగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అందుకోసం దేశంలోని బిజెపి యేతర శక్తులను, ప్రజాస్వామ్య వాదులను కలుపుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. మచిలీపట్నం కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో ని పంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు,పెట్రోలు డీజిల్, కరెంటు బిల్లుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ధరల పెరుగుదలకు ప్రధాన కారణం మోడీ విధానాలే అని అన్నారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికలు అయిపోయిన వెంటనే పెట్రోలు, డీజిల్ ధరలు గ్యాస్ ధరలు పెంచేశారని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి పెట్రోల్ ధర లీటర్ 65 రూపాయలుంటే దానిని 125 రూపాయలు పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచారని,ఇసుక, స్టీలు, సిమెంటు ధరలు విపరీతంగా పెంచేశారని చెప్పారు. దీంతో నిర్మాణ రంగం కుదేలు అయిందన్నారు. పనులు లేకుండా పోయి కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధం పేరుతో నూనెల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరిచారు అని ధ్వజమెత్తారు. దీని వెనుక ప్రభుత్వం, కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉందని స్పష్టం చేశారు. ఈ రకంగా మొత్తం దేశం అంతా కూడా ఈ పెరుగుతున్న ధరలతో పరిస్థితి కనిపిస్తోందనీ, అధికారంలోకి వచ్చినప్పుడు 2014లో ఆరోజు 62 రూపాయలు పెట్రోల్ రేటు ఉంటే దీన్ని 30 రూపాయలు ఇస్తానని అధికారంలోకి వస్తే అని చెప్పిన మోడీ చివరకు నూట పాతిక రూపాయలకు పెంచారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందని సొల్లుకబుర్లు చెబుతున్నారని, ఇప్పుడు మూడు రెట్లు పెరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్ ధరలు పెరగటం లేదని చెబుతున్నారు కానీ మన దేశంలో మాత్రం ధరలు పెంచుతూనే ఉన్నారని చెప్పారు. అలానే అంబానీలకు దేశాన్ని కట్టబెట్టే ఆలోచన లో మోడీ ఉన్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగం తో పాటు దారిద్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారకుడు మోడీ నేనని పేర్కొన్నారు. గత నెల రోజుల్లో టాక్సీలు పెరగడంతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి జనం తల్లడిల్లుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం మాత్రం పెరగటం లేదని అన్నారు. ఈ మధ్యన ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పీఆర్సీ అమలు కోసం ఆందోళన చేశారని అయితే ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని తెలియడంతో అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారని తెలిపారు. పొదుపు చేస్తున్నటువంటి ప్రావిడెంట్ ఫండ్ మార్కెట్లో పెడుతున్నారని, షేర్ మార్కెట్ దెబ్బతింటే ఎవరు సమాధానం చెప్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల అంతా కొత్త పెన్షన్ అమలు చేయాలని చేస్తున్న ఉద్యమం పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ ఎన్నికల సమయంలో మాట తప్పం, మడమ తిప్పం అని చెప్పారని,నేను చూశాను, విన్నాను అంటూ కబుర్లన్నీ చెప్పడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు అమలు చేయకుండా, అడిగిన వారిపై నిర్బంధం ప్రదర్శిస్తున్నారని అన్నారు. విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిన ప్రజలపై మోయలేని భారం వేశారన్నారు. 50 యూనిట్ల తయారీ విధానాన్ని 30 యూనిట్లకు తగ్గించడమే కాకుండా యూనిట్కు రెండు రూపాయలు అదనంగా పెంచి ప్రజల మీద భారాలు వేశారని గుర్తు చేశారు. నెలకు 300 యూనిట్లు దాటితే ప్రభుత్వ పథకాలన్నీ కట్ చేస్తున్నారని తెలిపారు. చిన్నపాటి ఉద్యోగం చేస్తున్న వారికి కరెంటు బిల్లు 300 యూనిట్లు దాటిన అనే పేరుతో సంక్షేమ పథకాలు ఏమి రాకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ పెరిగిన విద్యుత్ ఛార్జీలు చూ సుకుంటే 300 యూనిట్లు కాలిచే సాధారణ, మధ్య తరగతి, పేద వాళ్ళకు తప్ప ,500 నుండి 1000 యూనిట్లు కాలిచే వారికి రేట్లు పెంచలేదని అన్నారు. ఇప్పటికే రైతులు, ప్రజలు ఆదాయం తగ్గుతున్న పరిస్థితి కనిపిస్తోందని, అందుకని ప్రభుత్వం పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా ఈ రోజున దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఏమి తినాలి, ఏ భాష మాట్లాడాలి, ఏ విధంగా పూజ చేయాలి, ఏ దేవుడిని నమ్మాలి అనేది వ్యక్తిగత ఇష్టం అన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కూడా తుంగలో తొక్కేసి అంతా సర్వనాశనం చేసి ఈరోజు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి కార్పొరేట్ శక్తులను పోషిస్తున్నారని ధ్వజ మెత్తారు.అందుకే దీనికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వాన్ని ఓడించే కర్తవ్యం దేశంలో ఎవరికైనా ఉందా అంటే అది కమ్యూనిస్టుల కే ఉందని తెలిపారు. ముఖ్యమైన కర్తవ్యం మన రాష్ట్రంలో ఉన్నటువంటి పార్టీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ఇద్దరూ కూడా బిజెపి మోడీకి అడుగులకు మడుగులొత్తుతూ ఉన్నారు. ఇక్కడ బూతులు తిట్టుకుంటూ పార్లమెంట్లో ఇద్దరూ కలిసి మోడీని కావలించుకుని చేతులెత్తేసి మద్దతు పలుకుతున్నారు. సీఎం జగన్ మోదీ పథకాలన్నింటినీ రాష్ట్రంలో వేగంగా అమలు చేస్తున్నాడని చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడతాను అన్నాడని, ఇప్పుడు విద్యుత్తు ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ మొత్తం రాష్ట్రం అంతా కూడా మోడీ రాజ్యం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని జగన్ పై విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి రాజన్న రాజ్యం అంటే ఇదేనా చెప్పాలన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీ ఎన్టీరామారావు ఏదైతే చెప్పారో ఆ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని మాటల్లో కాకుండా చేతల్లో కాపాడాలని సూచించారు. ఇక సమస్యలు పరిష్కరించాలని ఎవరైనా విజయవాడ రావాలని చూస్తే రోడ్లు,అక్కడ ముఖ్యమంత్రి నివాసం చుట్టూ ముళ్ళకంచె వేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల ఏమైనా ఉగ్రవాదుల అనిప్రశ్నించారు ఉపాధ్యాయుల సిపిఎస్ రద్దు వాగ్దానాలు అమలు చేయడానికి ఉపాధ్యాయులు ధర్నాకు విజయవాడ పిలుపునిస్తే అక్రమంగా అరెస్టు చేయడం తప్పన్నారు. మీరు ఏం చేయగలరు, ఏం చేయాలో చూపించాలన్నా రు. ఈరోజు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడు తున్నట్లు తెలిపారు. ఈరోజు ముస్తాబాద గ్రామంలో పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలు అందరూ ధర్నాలో పాల్గొనడాన్ని అభినందిస్తూ ఈ ఉద్యమాన్ని కాదు రాబోయే రోజుల్లో ప్రజాసంఘాల ఐక్యవేదిక, ప్రజా సంఘాలు కలిసి విజయవాడ కేంద్రంగా పోరాటాలు చేపడతారన్నారు. ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో గ్రామాల్లో ఈ విధంగా ఉద్యమాలు చేసన్తూ ముందుకు సాగాలనే లక్ష్యం తీసుకున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల నాయకులు కైలే ఏసుదాసు, దాసి బాబురావు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చిత్తశుద్ధితో నిర్వహించాలి: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ



నరసరావుపేట.ఏప్రిల్ 25.(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు పై తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మరియు అనుబంధ కమిటీలతో పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ ఇక పై వాట్సాప్, టెలిగ్రామ్ లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి వినూత్న కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ రెండేళ్లకు ఒకసారి చేపట్టే సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చెప్తూ మన ఈ కార్యక్రమాన్ని కమిట్మెంట్ గా తీసుకొని దీని పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలన్నారు.నరసరావుపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని పార్టీ నాయకులకు ఆదేశించారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ సానుభూతిపరులు సభ్యత్వ నమోదు పునరుద్దాన చేసుకోవలసిందిగా మనవి చేశారు.నమోదు ఎలా చేసుకోవాలంటే ఇప్పటికే పార్టీలో సభ్యులుగా ఉన్నవారు సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవాలన్న,కొత్తగా సభ్యత్వం తీసుకోవాలన్న మీ ద్వారా మీ కుటుంబ సభ్యులను,స్నేహితులను పార్టీలో చేర్చాలన్న అన్ని వాట్సప్ ద్వారా చేసుకోవచ్చున్నారు.దీని కోసం ఫోన్ లో 9858175175 నెంబర్ ను సేవ్ చేసుకుని వాట్సాప్ నుంచి ఈ నెంబర్కు హాయ్ అని సందేశం పంపించడం ద్వారా నమోదు ప్రక్రియ మొదలవుతుంది అన్నారు.పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రెండు లక్షల ప్రమాద భీమా అందిస్తుందన్నారు.కుటుంబ ఆర్థిక కారణాల దృష్ట్యా,కార్యకర్తల పిల్లల చదువులు ఆగిపోయినా,కార్యకర్త తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో చికిత్స తీసుకులేని స్థితిలో ఉన్నా అటువంటి వారికి పార్టీ అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.ఈ సమావేశంలో నల్లపాటి రాము,బండారుపల్లి విశ్వేశ్వరరావు,ఇండ్లమూరి రామారావు,కోట ప్రసాద్,మానుకొండ జాహ్నవి,రావెల లక్ష్మీనారాయణ,కొల్లి బ్రహ్మయ్య,వాసిరెడ్డి రవి,దాసరి ఉదయ్ శ్రీ,మబు,బడే బాబు,చంద్ర శేఖర్,మక్కెన ఆంజనేయులు,గూడూరు శేఖర్, అడుసుమల్లి అప్పారావు,చల్లా సుబ్బారావు,మెడబలిమి నవీన్,గాడిపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామ మాత్రం కార్పొరేటర్ గా పని చేస్తున్నాం

### టీడీపి లో గెలిచిన కార్పొరేటర్ల ఆగ్రహం



మచిలీపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన :మచిలీపట్నం కార్పొరేషన్ ఎన్నికలలో టిడిపి తరుపున గెలిచిన మా పదవి నామ మాత్రం లాగా నే ఉంది అని ఆ వార్డుల్లో ఓడిపోయిన వైసీపీ నాయకులు మాటలే అధికారులు వింటున్నారుఅని అందరూ మండి పడ్డారు.సోమవారం వాళ్లకు జరుగుతున్న పరిస్థితి తుల పట్ల వినతి పత్రం కలెక్టర్ కి అందజేశారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ మేము గెలిచిన మా మాటలు ఏ అధికారి వినడం లేదు అని కనీసం మా వార్డులో శానిటేషన్ కూడా కొట్టిచుకోలేని పరిస్థితుల్లో ఉన్నాం అంటూ టిడిపి కార్పొటర్లు రాము, అన్నం ఆనంద్ , సమంతా కీర్తి ,సుధాకర్లు మండి పడ్డారు. కాగా ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి ఫణి కుమార్ తదితరులు పాల్గున్నారు.

## ఘనంగా శ్రీ దత్త హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ జన్మదిన వేడుకలు

నరసరావుపేట .ఏప్రిల్ 25.(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ గుండె వైద్య నిపుణులు శ్రీ దత్త హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ జన్మదిన వేడుకలు నరసరావుపేట లోని రామకృష్ణ ఓరియంటల్ స్కూల్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు అదే విధంగా నా పుట్టినరోజు సందర్భంగా రామకృష్ణ ఒరియేటల్ స్కూల్ లో 10వ తరగతి పరీక్షలో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు 11,116 9వ తరగతి చదువుతున్న విద్యార్థులో స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి 10,116 ఈ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఇస్తాను అని అన్నారు అదే విధంగా 10వ తరగతి పరీక్షలకు రాయబోతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ స్టేషనరి వస్తువులు విద్యార్థులకు అందచేశారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు మరియు శ్రీ దత్త హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ వారి సతీమణి గార్లపాటి జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

## సామాన్య ప్రజానీకానికి బాసటగా కొల్లు రవీంద్ర



మచిలీపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన :సామాన్య ప్రజానికంలో భాగమైన మహిళలు, చిన్నపిల్లలు బస్సులు లేక ఉదయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ లో పడిగాపులు పడుతున్నారని మచిలిపట్నం తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మచిలీపట్నం స్థానిక ఈడేపల్లి దగ్గర ఆర్టీసీ బస్టాండ్ బస్ కాంప్లెక్స్ నందు సోమవారం ఉదయం సిపిఎస్ రద్దు కోరుతూ ఉపాద్యాయులు తలపెట్టిన చలో విజయవాడ ముట్టడిని భగ్నం చేసేందుకు పోలీసులు మచిలీపట్నం నుండి విజయవాడ వెళ్లే ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. తెల్లవారుజాము నుండి ఆర్టీసీ బస్టాండ్ ,మూధుస్తంభల సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్లో పోలీసులు భారీగా మోహరించారు బస్సులో ప్రయాణించే ప్రయాణికులను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే ప్రయాణానికి అనుమతిస్తున్నారు అని తెలుసుకున్న రవీంద్ర హుటాహుటిన బస్టాండ్ కి వచ్చారు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులతో మాట్లాడారు ఆర్టీసీ సిబ్బందిని విజయవాడ నాన్ స్టాప్ బస్సులు ఎందుకు రద్దు చేశారని వివరణ కోరగా వారు సమాధానం చెప్పడానికి నిరాకరించారు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నిరసన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు పోలీసులకు ,రవీంద్రకు మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది సామాన్య ప్రజలను చిన్నపిల్లల్ని మహిళలు వృద్ధులు ఆస్పత్రికి వెళ్లే ప్రయాణికులకోసం బస్సు సర్వీసులు అనుమతించడం తో గొడవ సర్దుమనిగింది.




# దుబాయ్ లో ఆ ఇద్దరి సీక్రెట్ భేటీ దేనికోసం?



మహేష్ నటించిన 'సర్కారు వారి పాట' మే 12న విడుదల కానుంది. అంటే కనీసం రెండు వారాల సమయం కూడా లేదు. ఈ మూవీ ప్రమోషన్స్ కి ఇది కీలక సమయం. కానీ ఇప్పుడు ఉన్నట్టుండి ఆకస్మికంగా సూపర్ స్టార్ మహేష్ విదేశాలకు ప్రయాణమవ్వడం హాట్ టాపిక్ గా మారింది. ఆదివారం నాడు సూపర్ స్టార్ మహేష్ దుబాయ్ కి వెళుతూ హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించడంతో రకరకాల గుసగుసలు వైరల్ అయిపోతున్నాయి. ఈ ప్రయాణం ఒంటరిగా కాదు.. తనతో పాటే దర్శకధీరుడు రాజమౌళి జాయిన్ అవుతున్నారన్న టాక్ వినిపించింది. ఇక మహేష్ – రాజమౌళి చిత్రం స్క్రిప్టు పనులు సాగుతుండగా.. వచ్చే ఏడాది ఈ క్రేజీ పాన్ ఇండియా చిత్రం సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పటికే పలు కథలను రాజమౌళి మహేష్ కి వినిపించినా ఏదీ ఖరారు చేయలేదన్న టాక్ ఉంది. దీంతో ఆ ఇద్దరూ సీరియస్ గా ఇకపై తమ ప్రాజెక్ట్ పై దృష్టి సారిస్తారని కథా చర్చలు సాగించేందుకే ఇప్పుడు దుబాయ్ వెళుతున్నారని గుసగుస వినిపిస్తోంది. ఇక ఆ ఇద్దరితో పాటు రచయితల బృందం కూడా దుబాయ్ వెళుతున్నారా? అన్నదానికి సమాధానం రావాల్సి ఉంది. 'సర్కారు వారి పాట' డబ్బింగ్ సెషన్స్ ప్రమోషనల్ ఈవెంట్ లలో పాల్గొనాల్సిన మహేష్ దుబాయ్ కి ఆకస్మిక పర్యటనను ఖరారు చేయడం వల్లనే ఇన్ని సందేహాలు నెలకొన్నాయి. అయితే ఈసారి షార్ప్ గా పర్యటన ముగించి తిరిగి సర్కార్ వారి ప్రమోషన్స్ లో పాల్గొనేందుకు మహేష్ వెనక్కి వస్తారట. ఇక ఏదైనా సినిమాని ప్రారంభించే ముందు కానీ చిత్రీకరణ పూర్తయిన అనంతరం కానీ వెకేషన్స్ కి వెళ్లి రిలాక్సయ్యే అలవాటు మహేష్ కి ఉంది. ఈసారి తన కుటుంబంతో కలిసి దుబాయ్ వెళుతున్నట్టుగా లేదు.

# పుష్ప 2లో మరో సీనియర్ హీరో.. క్యారెక్టర్ అదే !



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప–ది రైజ్' చిత్రం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో పుష్ప రాజ్ గా అల్లు అర్జున్ అద్భుతంగా నటించాడు. బన్నీ నటన చూసి సాధారణ ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు కూడా ఫిదా అయిపోయారు. అయితే ప్రస్తుతం పుష్ప 2 కోసం బన్నీ ఫుల్ బిజీగా ఉన్నాడు. కాగా పుష్ప 2 పై ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. పుష్ప 2 లో మరో సీనియర్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ ఉందట. ఆ క్యారెక్టర్ లో బాలీవుడ్ సీనియర్ సునీల్ శెట్టి నటించబోతున్నాడని తెలుస్తోంది. ఏది ఏమైనా 'పుష్ప సినిమాలో అల్లు అర్జున్ యాక్టింగ్ ఓ రేంజ్‌లో ఉంది. పుష్పరాజ్ లాంటి పాత్రను స్టార్ హీరో చేసి మెప్పించడం చాలా రిస్క్. బన్నీ ఆ రిస్క్ ను బాగా హ్యాండిల్ చేశాడు. ఇక ఈ సినిమాలో సమంత తన డాన్స్‌తో, అలాగే రష్మిక తన నటనతో కేక పెట్టించారు. దేవిశ్రీప్రసాద్ కూడా తన మ్యూజిక్ తో మైండ్ బ్లాంక్ చేశాడు. పుష్ప 2 కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# లోడెడ్ వెపన్స్ లా దూసుకొస్తున్న చిరు-చరణ్!



'ఆచార్య' రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. విడుదలకి ఇంకా నాలుగు రోజులే సమయం ఉంది. దీంతో మరోవైపు ప్రచారం జోరుగా సాగుతోంది. తండ్రీ–కుమారులు చిరంజీవి–రామ్ చరణ్ లు ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. మొదటిసారి ఈ త్రయం వెండి తెరపై కీలక పాత్రలో మెప్పించడానికి రెడీ అవుతున్నారు. గెస్ట్ రోల్ గా ఎంటర్ అయిన పాత్ర సినిమాలో ఆద్యంతం ఆకటుకోవడమే కాక నిడివి కూడా ఎక్కువగానే ఉంటుందని తెలుస్తోంది. డాన్సుల విషయంలో తండ్రితోనే తనయుడి పోటీకి సై అన్నాడు. చిరంజీవి 'ఆచార్య' పాత్ర పోషిస్తుంటే.. అందులో ఆచార్య శిష్యుడు సిద్ధ పాత్రలో నటిస్తున్నాడు. ఈ రెండు పాత్రల యాక్షన్ ఎపిసోడ్స్ సినిమాలో ప్రత్యేక ఆకర్షణ నిలుస్తాయని తెలుస్తోంది. కొరటాల మార్క్ సెన్సిబుల్ యాక్షన్ తో ఆద్యంతం ఆకట్టుకుంటారని అంచనాలు నెలకొంటున్నాయి. తాజాగా చిరంజీవి–చరణ్ కొత్త పోస్టర్ ఒకటి రిలీజ్ అయింది. ఇందులో చరణ్–చిరంజీవిలను ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్ లో రిలీజ్ చేసారు. ఆ పోస్టర్ చూసిన తర్వాత సినిమాలో ఇలాంటి యాంగిల్ కూడా ఉంటుందా? అన్న సందేహం రాక మానదు. అవును తండ్రీ కొడుకులిద్దరు ఆర్మీ వార్ దుస్తుల్లో యుద్దానికి సంసిద్ధమైనట్లు రివీల్ చేసారు. ఓ కొండ ప్రాంతంలో వెనుక జీపులు..ముందు ఆచార్య..సిద్ధలు షర్ట్ మడతెట్టి యెగ్రసివ్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ దుస్తుల్లో చిరు–చరణ్ లు లోడ్ చేసిన గన్స్ లా హైలైట్ అవుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇప్పటివరకూ చరణ్–చిరు లుక్ లు ఒక యాంగిల్ లోనే హైలైట్ అయ్యాయి. ధర్మస్థలి కోసం హీరోలిద్దరి పోరాటాన్ని నక్సల్స్ దుస్తుల్లో హైలైట్ చేసారు. తాజాగా కొత్త పోస్టర్ తో సినిమాలో అంతకు మించి స్పెషల్ ఉందని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమాని దాదాపు 150 కోట్ల బడ్జెట్ తో నిర్మించినట్లు సమాచారం. కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ– మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. నిరంజన్ రెడ్డి– అవినాశ్ రెడ్డి నిర్మాతలు. మణిశర్మ సంగీతం అందించారు. పూజాహెగ్డే చరణ్ కి జోడీగా నటించింది. సంగీత కీలక పాత్ర పోషించారు.

# ఏలియన్ వేశంలో తిరుగుతున్న స్టార్ హీరోయిన్ భర్త..

ఈమధ్య ముంబయిలో ఒక వ్యక్తి ఏలియన్ వేశంలో తిరుగుతున్నాడు. అతడు మీడియా కంట పడకుండా ఏలియన్ వేశంతో పూర్తిగా ఫేస్ ను కవర్ చేసుకుని తిరుగుతున్నాడు. ఏ ఒక్కరి కంట పడకుండా అతడు పలు కార్యక్రమాలకు హాజరు అవుతున్నాడు. ఒకప్పుడు ఫోటోలకు గర్వంగా ఫోజులు ఇచ్చిన ఈ ప్రముఖ హీరోయిన్ భర్త ఇప్పుడు మీడియాకు మొహం చూపించకుండా ఇలా ఏలియన్ వేశంలో తిరుగుతున్నాడు. ఇలా ఏలియన్ వేశంలో తిరుగుతున్నది మరెవ్వరో కాదు బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ శిల్పా శెట్టి భర్త రాజ్ కుంద్రా. ఈయన పోర్నో గ్రఫీ కేసులో నింధితుడిగా ఉన్నాడు. కొన్నాళ్ల పాటు జైలు జీవితాన్ని గడిపిన ఈయన ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నాడు. బెయిల్ మీద ఉన్న ఆయన మళ్లీ తన వ్యాపారాలను చురుకుగా చేస్తున్నాడు. ఆయన ఒక సెలబ్రెటీ అవ్వడం వల్ల రెగ్యులర్ గా బయట తిరుగుతూ ఉన్నాడు. ఆయన బయట తిరిగిన సమయంలో మీడియా ఫోకస్ ఎక్కువగా ఉంటుంది. దాంతో ఆయన తన ఫేస్ ను కవర్ చేసుకునేందుకు ఇలా ఏలియన్ లుక్ లో కనిపిస్తున్నాడు. ఏలియన్ మాదిరిగా పూర్తిగా ఫేస్ ను కవర్ చేస్తూ బయట తిరగడం వల్ల సోషల్ మీడియాలో ఆయన గురించి మరింత ఎక్కువగా చర్చ జరుగుతుంది. సోషల్ మీడియా లో ఆయన గురించి ఎక్కువగా ట్రోల్స్ వస్తున్నాయి. ఒకప్పుడు భార్య శిల్పా శెట్టి తో కలిసి సగర్వంగా తిరిగిన రాజ్ కుంద్రా ఇలా అవ్వడం దారుణం.. ఆయన చేసిన తప్పిదాలే ఆయన తల దించుకునేలా చేశాయి.. మొమం చూపించకుండా చేశాయి అంటూ విమర్శలు వస్తున్నాయి. ఆయన అక్రమ సంపాదన కోసం ప్రాకులాడి ఇక్కడికి తీసుకు వచ్చాడు. ఆయన జీవితంలో చాలా తప్పులు చేశాడు అంటూ బాలీవుడ్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్




సెలబ్రెటీగా మంచి పేరు తో దేశం మొత్తం కూడా పాపులారిటీని దక్కించుకున్న రాజ్ కుంద్రా ఇప్పుడు కనీసం మీడియా కంట పడకుండా తిరిగే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఆయన బెయిల్ మీద ఉన్న కారణంగా విదేశాలకు వెళ్లే అవకాశం లేదు. బిజినెస్ వ్యవహారాలు లేదా ఇతర కార్యక్రమాల కోసం కూడా విదేశాలకు ఆయన వెళ్లడానికి వీలు లేకుండా కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

# సీనియర్ స్టార్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశ్యం అదేనా?



కేజీఎఫ్ 2 సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ నటించిన విషయం తెల్సిందే. సినిమా విడుదలకు ముందు సంజయ్ దత్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. కేజీఎఫ్ 2 గురించి ఆయన ఇండైరెక్ట్ గా చేసిన వ్యాఖ్యల గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున హడావుడి కనిపించింది. కేజీఎఫ్ 2 విషయంలో సంజయ్ దత్ అసంతృప్తితో ఉన్నాడు అంటూ చాలా మంది ఊహించేసుకున్నారు. ఆ సమయంలో సంజయ్ దత్ ఆ వార్తలను కొట్టి పారేయలేదు.. అంతే కాదు ఆయన వాటిని సమర్థించినట్లుగా వ్యాఖ్యలు చేశాడు. దాంతో కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో సంజయ్ దత్ కు ఏదో విషయంలో చెడిందేమో అంటూ గుసగుసలు వినిపించాయి. కాని కేజీఎఫ్ 2 సినిమా విడుదల సమయంలో సంజయ్ దత్ తన వంతు ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల అవన్నీ పుకార్లే అని తేలిపోయింది. కేజీఎఫ్ 2 విడుదల అయిన తర్వాత సంజయ్ దత్ తో పాటు సినిమాలోని ప్రతి ఒక్కరికి కూడా మంచి పేరు దక్కింది. బాలీవుడ్ లో ఈ సినిమా ఏకంగా 300 కోట్ల వసూళ్లు రాబట్టి ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతున్న నేపథ్యంలో అంతా కూడా అవాక్కవుతున్నారు. కేజీఎఫ్ 2 సినిమా విడుదల తర్వాత సంజయ్ దత్ నుండి ఒక ఓపెన్ లేఖ బయటకు వచ్చింది. బాలీవుడ్ తో పాటు ప్రతి చోట కూడా అద్భుతమైన వసూళ్లను ఈ సినిమా రాబడుతున్న నేపథ్యంలో అంతా అవాక్కవుతున్నారు. సంజయ్ దత్ కూడా స్పందిస్తూ ఇలాంటి సినిమాలో నటించడం సంతోషాన్ని కలిగించింది అన్నట్లుగా వ్యాఖ్యలు చేశాడు. సినిమాలో తన పాత్ర పరిమితంగా ఉన్నా కూడా మంచి ప్రాముఖ్యత ఉన్న పాత్ర అవ్వడం వల్ల సంజయ్ దత్ చాలా హ్యాపీగా ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే ప్రత్యేకంగా కేజీఎఫ్ సినిమాలో నటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. బాలీవుడ్ లో ఈ సినిమా సాధిస్తున్న వసూళ్లను చూసి ప్రతి ఒక్కరు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేజీఎఫ్ గురించి తక్కువ చేసి మాట్లాడటం మరియు ప్రశాంత్ నీల్ ను తక్కువ చేసి మాట్లాడటం వల్లే ఇప్పుడు ఇలా స్పందించాడు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వ్యాఖ్యలకు అప్పటి వ్యాఖ్యలను సరి చేసుకోవడం అనిపిస్తుంది అంటూ సోషల్ మీడియా కామెంట్స్ చేస్తున్నారు.

# పవన్ కోసం ఈ బ్యూటీ కూడా రంగంలోకి దిగిందా ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. అయితే, ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటించబోతుంది. తాజా సమాచారం మేరకు వీరమల్లు సినిమాలో బాలీవుడ్ హాట్ బ్యూటీ 'నోరా ఫతేహీ' కూడా నటించబోతుందట. ఈ సినిమా కొత్త షెడ్యూల్ లో నోరా ఫతేహీ పై ఓ సాంగ్ ను షూట్ చేయబోతున్నారు. ఈ సాంగ్ లో పవన్ కళ్యాణ్ పార్ట్ ను తర్వాత ప్రత్యేకంగా షూట్ చేస్తారట. ఈ షెడ్యూల్ తో సినిమాలో కీలక భాగం షూటింగ్ మొత్తం పూర్తి అవుతుందట. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju, Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com